యాడ్స్ తక్కువ ధరకే
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు విస్తరించిన
'రాయల్ జర్నలిజం' దిన పత్రిక నందు
శుభాకాంక్షలు, వ్యాపార ప్రకటనలు, క్లాసిఫైడ్స్,
లీగల్ ప్రకటనలు వంటి ఏ ఇతర ప్రకటనలైనా
అతి తక్కువ ధరలకే ప్రచురించ బడును
( ప్రకటన ఇచ్చిన వారికి ఆ రోజు దిన పత్రిక లు రెండు ఉచితముగా అందించబడును )
పూర్తి వివరములకు : 6281086394 ను
సంప్రదించగలరు ఎడిటర్ : చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM
RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 208 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | ఆదివారం 25 ఆగష్టు 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE - 208 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 25 SUNDAY AUGUST 2024 | PAGES : 8 | Rs :2-00

# బుల్డోజర్‌తో న్యాయం ఆమోదయోగ్యం కాదు



దిల్లీ: ఇటీవల మధ్యప్రదేశ్‌లోని ఛత్తాపూర్ జిల్లాలో జరిగిన నిరసనల్లో పాల్గొన్న వ్యక్తి ఇంటిని బుల్డోజర్‌తో కూల్చివేయడంపై కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ మండిపడ్డారు. బుల్డోజర్‌తో న్యాయం ఆమోదయోగ్యం కాదని, వెంటనే ఆపేయాలని ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. 'నేరారోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి నేరం చేస్తే కోర్టు వారిని శిక్షిస్తుంది. ఆరోపణలు మోపిన వెంటనే ఆ వ్యక్తిని శిక్షించడం, వారి ఇంటిని కూల్చేయడం అంటే అది చట్టాన్ని పాటించకపోవడం. చట్టాన్ని కాపాడేవారికి, ఉల్లంఘించేవారికి మధ్య చాలా వ్యత్యాసం ఉంటుంది. ప్రభుత్వాలు నేరస్థుల్లా ప్రవర్తించకూడదు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, మానవత్వం.. వీటిని పాటించాలి. రాజధర్మం నెరవేర్చలేని వారు ప్రజా శ్రేయస్సుకు, దేశ సంరక్షణకు పనిచేయలేరు. బుల్డోజర్‌తో న్యాయం చేయడం ఆమోదయోగ్యం కాదు. కూల్చివేయడాలు వెంటనే ఆపేయాలి' అని ఆమె పేర్కొన్నారు. ఇటీవల ఓ ఆధ్యాత్మికవేత్త ఆరోపణలకు నిరసనగా ఛత్తాపూర్ జిల్లాలో నిరసన ప్రదర్శనలు జరిగాయి. నిరసన సమయంలో పలు హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలకు కారణమైన ఓ వ్యక్తి ఇంటిని బుల్డోజర్‌తో కూల్చేయడం గమనార్హం. ఇక, నిరసనల్లో ఇద్దరు పోలీసులకు గాయాలవడంతో పాటు పలు వాహనాలు దెబ్బతిన్నాయని పోలీసులు తెలిపారు. నిరసనలో పాల్గొన్న 150 మందిపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

# 2026 మార్చికల్లా వామపక్ష తీవ్రవాదానికి తెర



రాయ్‌పుర్: మావోయిస్టుల హింస ప్రజాస్వామ్యానికి సవాలుగా మారిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఇప్పటివరకు 17 వేలమంది దీనికి బలయ్యారని తెలిపారు. ఈ నేపథ్యంలోనే నక్సల్స్ అంతానికి బలమైన, పకడ్బందీ వ్యూహం అవసరమన్నారు. ఈ అంశంపై ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పుర్‌లో శుక్రవారం నిర్వహించిన అంతర్రాష్ట్ర సమన్వయ సమావేశంలో కేంద్ర మంత్రి పాల్గొని మాట్లాడారు. ఛత్తీస్‌గఢ్, ఝార?ండ్, ఒడిశా, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్రలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. 2004-14 వ్యవధితో పోలిస్తే 2014-24 మధ్యకాలంలో నక్సల్స్ సంబంధిత ఘటనల్లో 53 శాతం తగ్గుదల నమోదైనట్లు కేంద్రమంత్రి తెలిపారు. 2026 మార్చి నాటికి వామపక్ష తీవ్రవాదం నుంచి దేశాన్ని విముక్తి చేస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేసేందుకు కేంద్రం కృషి చేస్తోందన్నారు. ఏకకాలంలో భద్రతా కార్యకలాపాలు, అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఎన్ఐఏ, ఈడీ వంటి కేంద్ర సంస్థలు మావోయిస్టు హింస నిర్మూలనకు కృషి చేస్తున్నాయని తెలిపారు.

# 30న రాష్ట్ర వ్యాప్తంగా వనమహోత్సవం.. వేడుకలా చేద్దాం



అమరావతి: రాష్ట్రంలో నగరాలు, పట్టణ ప్రాంతాల్లో నగర వనాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని ఏపీ ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ, శాస్త్రసాంకేతిక శాఖ మంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. 11 మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల పరిధిలో నూతనంగా నగర వనాల అభివృద్ధి కోసం తొలి విడతగా కేంద్రం రూ. 15.4 కోట్లను మంజూరు చేసిందన్నారు. ఈ నిధులతో కర్నూలు, కడప, నెల్లిమర్ల, చిత్తూరులో రెండు, శ్రీకాళహస్తి, తాడేపల్లిగూడెం, పెనుకొండ, కదిరి, పలాస, విశాఖపట్నంలో నగరవనాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. అటవీ శాఖ అధికారులతో శనివారం పవన్ కల్యాణ్ చర్చించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 50 నగర వనాల అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని, రాబోయే 100 రోజుల్లో 30 నగర వనాల పనులు పూర్తి కావస్తాయని అధికారులు ఉప ముఖ్యమంత్రికి వివరించారు. కేంద్రం నుంచి వస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవడం ద్వారా రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంపొందించే అవకాశాలు లభించాయని తెలిపారు. రాష్ట్రంలో పచ్చదనం 50శాతం మేరకు ఉండాలని, ఇందులో భాగంగా నగర వనాలు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిపెట్టాలని సూచించారు. ఈ నెల 30న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఇందులో యువత భాగస్వామ్యాన్ని పెంచాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రతి గ్రామం, పట్టణం, నగరంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక వేడుకలా చేయాలని, ప్రభుత్వ శాఖలతోపాటు అన్ని విద్యా సంస్థలు, విశ్వ విద్యాలయాలు, పరిశ్రమలు, పేపర్ మిల్లులు, అధ్యాత్మిక సంస్థలు.. అన్నింటినీ ఇందులో పాలుపంచుకొనేలా చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

# వాటికి కాంగ్రెస్, ఎన్‌సీ ఓకే అంటే పోటీకి దూరం: మెహబూబా ముఫ్తీ



శ్రీనగర్: జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల కోలాహలం ప్రారంభమైంది. వచ్చే నెల జరిగే ఎన్నికలకు ఇప్పటికే కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ పొత్తును ప్రకటించి సీట్ల సర్దుబాటు చర్చలు నెరుపుతున్నాయి. తాజాగా పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ అధినేత్రి, మాజీ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీ పార్టీ మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, ఎన్‌సీ పొత్తు గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ రెండు పార్టీల పొత్తుకు ఓ ఎజెండా లేదని ముఫ్తీ విమర్శించారు. కేవలం సీట్ల పంపకం కోసమైతే తాము ఏ కూటమిలోనూ చేరబోమని చెప్పారు. ఒకవేళ తమ ఎజెండాకు కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీలు ఓకే అంటే.. తాము ఏకంగా పోటీ నుంచే తప్పుకుంటామని చెప్పారు. కశ్మీర్ సమస్యల పరిష్కారమే తమకు ప్రాధాన్యం తప్ప ఇంకేదీ ముఖ్యం కాదన్నారు.

**మేనిఫెస్టోలు అంశాలివీ..**

జమ్మూకశ్మీర్ ఎన్నికలకు అందరి కంటే ముందే మేనిఫెస్టో ప్రకటించిన పీడీపీ.. పాకిస్థాన్‌తో చర్చలు కోరుకుంటున్నట్లు అందులో పేర్కొనింది. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని శారదా పీఠానికి మార్గం తెరవాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. పాకిస్థాన్‌తో నియంత్రణ రేఖ వెంబడి ఉన్న ప్రజల మధ్య సత్సంబంధాలు, వాణిజ్యం కోరుకుంటున్నామన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌బీ మసీదులు, గుడులు, పుణ్యక్షేత్రాలకు విద్యుత్ బిల్లుల రద్దుబీ నీటిపై పన్ను రద్దు, ఏడాదికి 12 సిలిండర్లు, సామాజిక పెన్షన్ల రెట్టింపు వంటి హామీలు ఇచ్చారు.

**ఎన్నికల తేదీలు ఇవే..**

జమ్మూకశ్మీర్‌లోని 90 అసెంబ్లీ స్థానాలకు మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 18, సెప్టెంబర్ 25, అక్టోబర్ 1న మూడు దఫాలుగా పోలింగ్ జరగనుంది. అక్టోబర్ 4న ఫలితాలు ప్రకటించనున్నారు.

# బాపట్ల కేంద్రీయవిద్యాలయంలో విషవాయువుల లీక్-24 మంది విద్యార్థులకు అస్వస్థత



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఆగస్టు 24 : ఏపీలోని బాపట్ల కేంద్రీయ విద్యాలయంలో ఓ అనూహ్య ఘటన చోటు చేసుకుంది. విద్యార్థులు ల్యాబ్ లో ఉన్న సమయంలో అక్కడ గ్యాస్ లీక్ కావడంతో పొగలు కమ్ముకున్నాయి. ఈ ఘటనలో 24 మంది విద్యార్థులు ఊపిరాడక విలవిల్లాడారు. అనంతరం వీరిని ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. కెమిస్ట్రీ ల్యాబ్ లో ప్రయోగాలు చేస్తున్న తరుణంలో ఇలా విషవాయువులు లీక్ అయినట్లు తెలుస్తోంది. బాపట్ల కేంద్రీయ విద్యాలయంలో ఇవాళ ఎప్పటిలాగే విద్యార్థులు ల్యాబ్ లో ప్రయోగాలకు వెళ్లారు. అయితే అక్కడ ఉన్న గ్యాస్ లు లీక్ కావడంతో కెమికల్ రియాక్షన్ జరిగి ఉండొచ్చని భావిస్తున్నారు. ఒక్కసారిగా కమ్ముకున్న పొగలతో ఉక్కిరిబిక్కిరైన విద్యార్థులు బయటికి పరుగులు తీశారు. వెంటనే స్పందించిన స్కూలు సిబ్బంది వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం కూడా స్పందించింది. బాపట్ల కేంద్రీయ విద్యాలయంలో ప్రమాదంపై సీఎం చంద్రబాబు ఆరా తీశారు. ల్యాబ్ లో విద్యార్థులు రకరకాల కెమికల్ మిక్స్ చేసిన సమయంలో ప్రమాదకర వాయువుల విడుదలతో విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులతో మాట్లాడిన సీఎం చంద్రబాబు....పిల్లల ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రాణాపాయం లేదని, వైద్య సాయం అందిస్తున్నామని అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. పూర్తిగా కోలుకునే వరకు వైద్యుల పర్యవేక్షణలోనే విద్యార్థులను ఉంచాలని సీఎం సూచించారు.

# అచ్యుతాపురం సెజ్ మృతులకు వైసీపీ 5 లక్షల సాయం-కూటమిపై బొత్స ఫైర్



అమరావతి: ఏపీలోని అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్ లో ఉన్న ఎసెన్షియా ఫార్మాలో రియాక్టర్ పేలి 17 మంది చనిపోయిన ఘటనలో మృతుల కుటుంబాలతో పాటు బాధితులకు పార్టీ తరఫున సాయం చేయాలని వైసీపీ నిర్ణయించింది. ఈ మేరకు మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ఇవాళ సాయాన్ని ప్రకటించారు. ఈ ఘటనలో మృతుల కుటుంబాలకు 5 లక్షల చొప్పున, బాధితులకు లక్ష చొప్పున సాయం అందించనున్నట్లు బొత్స వెల్లడించారు. మరోవైపు ఎసెన్షియా ఘటనలో మృతుల కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన కోటి రూపాయల చొప్పున సాయం అందించకపోతే ధర్నాకు దిగుతామనంటూ వైఎస్ జగన్ చేసిన హెచ్చరికపై కూటమి నేతలు విమర్శలకు దిగడాన్ని బొత్స తప్పుబట్టారు. ప్రకటించిన సాయం ఇవ్వకపోతే ధర్నా చేస్తామనడాన్ని ఎలా తప్పుబడతారని ప్రశ్నించారు. ఈ విషయంలో కూటమి నేతలు ఎదురుదాడి చేయడం సరికాదన్నారు. బ్లాస్ట్ ఘటన తర్వాత సహాయ చర్యల్లో ప్రభుత్వం విఫలమైందన్న మండలి విపక్షనేత, మంత్రులెవరూ సక్రమంగా స్పందించలేదని వెల్లడించారు. పరిశ్రమల్లో రక్షణ చర్యల్లోనూ అంతులేని నిర్లక్ష్యం చూపుతున్నారన్న ఆయన, ఎంతసేపూ గత తమ ప్రభుత్వంపై నిందలు మోపడమే లక్ష్యంగా ఈ ప్రభుత్వం పని చేస్తోందని ఆక్షేపించారు. ఎక్కడైనా ఇలాంటి దుర్ఘటన జరిగినప్పుడు, అక్కడికి వచ్చే ప్రభుత్వ పెద్దలు, వెంటనే ఏమేం చేశారు?. బాధితుల ను ఎలా ఆదుకున్నారు?. భవిష్యత్తులో మళ్లీ జరగకుండా ఏ జాగ్రత్తలు తీసుకుంటారో చెబుతారని బొత్స గుర్తు చేశారు. కానీ, ఇక్కడికి వచ్చిన ప్రభుత్వ పెద్దలు, అసలు విషయాన్ని పక్కనపెట్టి ఏదేదో మాట్లాడుతున్నారన్నారు.

# ఏపీ నుంచి తెలంగాణకు రావాల్సిన నిధులు ఇప్పించండి



దిల్లీ: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు రాష్ట్ర ఆర్థిక స్థితిగతులను వివరించి సాయం చేయాలని కోరామని తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. శనివారం దిల్లీలో కేంద్రమంత్రిని కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. "విభజన చట్టంలో పేర్కొన్న మేరకు ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణకు రావాల్సిన నిదులు ఇంకా రాలేదు. వెంటనే ఇప్పించే విధంగా చూడాలని కోరాం. 2014-15లో కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి.. ఏపీ, తెలంగాణ రెండు రాష్ట్రాలకు చెందిన మొత్తం నిధులను ఆంధ్రప్రదేశ్ ఖాతాలోనే వేశారు. తెలంగాణ వాటా నిధులు తిరిగి ఇవ్వాలని కోరాం. 2019-20, 2021-22, 2022-23, 2023-24 సంవత్సరాలకు సంబంధించి వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి కేంద్రం కేటాయించిన నిధులు రాష్ట్రానికి రాలేదు. ఆ నిధులు కూడా వెంటనే విడుదల చేయాలని అడిగాం. వెంటనే స్పందించి పెండింగ్ అంశాలపై నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశాం" అని భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం చెప్పిన 8 అంశాలపై నిర్మలాసీతారామన్ సానుకూలంగా స్పందించారని భట్టి చెప్పారు. త్వరలోనే కేంద్ర, రాష్ట్ర అధికారులతో ఒక సమావేశం ఏర్పాటు చేసి పరిష్కార మార్గం చూపిస్తామని తెలిపారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున కేంద్ర మంత్రికి ఈ సందర్భంగా భట్టి ధన్యవాదాలు తెలిపారు.

# ప్రపంచంలోనే ఉత్తమ నగరంగా అమరావతి



అమరావతి: కృష్ణా జిల్లా కంకిపాడులో క్రెడాయ్ సౌత్ కాన్ -2024 ప్రారంభమైంది. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి బిల్డర్లు హాజరయ్యారు. సౌత్ కాన్‌కు ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ మంత్రి నారాయణ వచ్చారు. నిర్మాణ రంగం అభివృద్ధికి అధికారులతో సమీక్షిస్తున్నట్లు వెల్లడించారు. బిల్డర్లకు అనుమతుల కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్ తీసుకొస్తామని తెలిపారు. మున్సిపల్ శాఖతో అన్ని శాఖల సాఫ్ట్‌వేర్‌లను అనుసంధిస్తామని పేర్కొన్నారు. సింగిల్ విండో అనుమతులకు ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. అమరావతితో పాటు అన్ని ప్రాంతాల అభివృద్ధి తమ లక్ష్యమని స్పష్టం చేశారు. అమరావతి రాజధాని నిర్మాణానికి రూ. 60వేల కోట్లు ఖర్చవుతుందన్నారు. సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు. ప్రపంచంలోనే ఉత్తమ నగరంగా అమరావతి నిలుస్తుందని వెల్లడించారు.

# ఎడిటోరియల్

## వినూత్న విదేశాంగ విధానం

నలుగురు నడిచిన బాటలో నడవటం, సంప్రదాయంగా వస్తున్న విధానాలను అనుసరించటం శ్రేయస్కరమని చాలామంది అనుకొనేదే. కొత్త ప్రయోగాలకు దిగితే ఏం వికటిస్తుందోనన్న సంశయమే ఇందుకు కారణం.ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం ప్రారంభించిన తాజా యూరోప్ పర్యటన మన విదేశాంగ విధానం కొత్త మలుపు తిరిగిన వైనాన్ని వెల్లడించింది. ఇది మంచిదా, కాదా అన్నది ముమ్ముందు తేలుతుంది. అయితే తాము ఎవరికీ దగ్గరా కాదు... దూరమూ కాదని అటు రష్యాకూ, ఇటు పాశ్చాత్య దేశాలకూ మనం చెప్పినట్టయింది. ఒక రకంగా ఇది ప్రచ్ఛన్న యుద్ధ దశలో మన దేశం అనుసరించిన అలీన విధానాన్ని గుర్తుకుతెస్తుంది.మోదీ రెండు రోజులు పోలెండ్‌లో పర్యటించారు. అధ్యక్షుడు ఆంద్రెజ్ దుదాతో సమావేశమయ్యారు శుక్రవారం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో చర్చలు జరిపారు. ఇవి రివాజులో భాగంగా సాగిన పర్యటనలు కాదు. మన దేశ ప్రధాని ఒకరు పోలెండ్‌ను సందర్శించటం గత నలభై అయిదేళ్లలో ఇదే తొలిసారి. 1955లో అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, 1967లో ఇందిరా గాంధీ, 1979లో మొరార్జీ దేశాయ్ ఆ దేశంలో పర్యటించారు. కానీ అప్పటికది సోవియెట్ యూనియన్ ఛత్రచ్ఛాయలో ఏర్పడ్డ వార్సా సైనిక కూటమిలో భాగం. అయితే, 1991లో సోవియెట్ యూనియన్ కుప్పకూలడానికి చాలా ముందే పోలెండ్ బాట మార్చింది. సోవియెట్‌కు వ్యతిరేకంగా ఏర్పడిన నాటో కూటమి దేశాలకు చేరువైంది.1999లో నాటోలో చేరింది. 2004లో యూరొపియన్ యూనియన్ (ఈయూ)లో భాగమైంది. ఆ తర్వాత మరెప్పుడూ మన ప్రధానులు ఆ దేశాన్ని సందర్శించ లేదు. ఇక సోవియెట్‌లో ఒకప్పుడు భాగమైన ఉక్రెయిన్ 26 ఏళ్ల క్రితం స్వతంత్ర దేశంగా ఆవిర్భవించింది. పాశ్చాత్య దేశాల సలహాతో తన అణ్వస్త్రాలను స్వచ్ఛందంగా వదులుకుంది. భిన్న సందర్భాల్లో వాటి మనోభావాలకు తగినట్టు తన విధానాలను తీర్చిదిద్దుకుంది. వాజపేయి హయాంలో మన దేశం నిర్వహించిన అణు పరీక్షలను వ్యతిరేకిస్తూ ప్రకటనలు చేసింది. మన కశ్మీర్ విధానాన్ని ఖండిస్తూ వచ్చింది. పాకిస్తాన్‌కు శతఘ్నులు విక్రయించింది.రెండు దేశాల మధ్య ఉండే ద్వైపాక్షిక సంబంధాలు మూడో దేశానికి వ్యతిరేకమని భావించటం మూర?త్వమే అవుతుంది. అలాంటి మూర?త్వాన్ని ఈమధ్య అమెరికాతో పాటు ఉక్రెయిన్ కూడా ప్రదర్శించింది. జూలై రెండో వారంలో మోదీ రష్యాలో పర్యటించినప్పుడు జెలెన్‌స్కీ ట్విటర్ వేదికగా భారత్‌ను విమర్శించారు. నెత్తురంటిన పుతిన్‌తో ఎలా కరచాలనం చేస్తారని మోదీని ప్రశ్నించారు. ప్రపంచంలోనే అత్యంత క్రూరుడైన నేరగాడిని హత్తుకోవటం విచారకరమన్నారు.ఆ సమయంలో మోదీ తమ దేశంలో ఉన్నారన్న సంగతిని కూడా విస్మరించి కియూవ్‌లో పిల్లల ఆస్పత్రిపై రష్యా బలగాలు దాడి చేసిన మాట వాస్తవమే. అయితే ఆ ఉదంతాన్ని పుతిన్ సమక్షంలోనే మోదీ ఖండించారు. అయినా జెలెన్‌స్కీకి అది సరిపోలేదు. తాము రష్యాతో యుద్ధం చేస్తున్నాం గనుక ప్రపంచమంతా దాన్ని దూరం పెట్టాలన్న వైఖరిని ప్రదర్శించారు. ఇది తెలివితక్కువతనం. భారత్-రష్యా సంబంధాల సంగతే తీసుకుంటే రష్యా అనేక కారణాల వల్ల పాకిస్తాన్‌కు ఆయుధ విక్రయంపై ఉన్న ఆంక్షలను పదేళ్లక్రితం సడలించింది.దూరశ్రేణి క్షిపణులు, ఇతర రక్షణ పరికరాలు అందజేసింది. ఎంఐ-26 సైనిక రవాణా హెలికాప్టర్లను సమకూర్చుకోవటానికి సాయం అందజేసింది. మనకు ఆయుధాలు, ఇతర రక్షణ పరికరాలు విక్రయించినప్పుడల్లా సమతూకం పాటించే నెపంతో పాకిస్తాన్‌కు కూడా అమ్మకాలు సాగించటం రష్యా నేర్చుకుంది. చైనాతో దాని సంబంధాలు సరేసరి. ఇలా మనకు బద్ధ వ్యతిరేకమైన రెండు దేశాలతో రష్యా సంబంధాలు నెరపుతున్నప్పుడు మనం మాత్రం తమతోనే ఉండాలని అటు రష్యా, ఇటు ఉక్రెయిన్ కోరుకోవటం అర్థరహితం.రష్యా - ఉక్రెయిన్‌ల మధ్య మూడేళ్లుగా సాగుతున్న యుద్ధాన్ని ఆపటానికి ఒక తటస్థ దేశంగా భారత్ కృషి చేయాలని చాలా దేశాలు ఆశపడుతున్నాయి. ఉక్రెయిన్‌పై రష్యా దురాక్రమణను మన దేశం ఖండించలేదు. రష్యాను విమర్శిస్తూ తీసుకొచ్చిన తీర్మానాలపై వోటింగ్ సమయంలో మన దేశం గైర్హాజరైంది. అయితే యుద్ధ క్షేత్రంలో కాక చర్చలతో, దౌత్యంతో మాత్రమే ఏ సమస్యకైనా పరిష్కారం లభిస్తుందని వివిధ అంతర్జాతీయ వేదికలపై మోదీ ఈ మూడేళ్లుగా చెబుతూ వచ్చారు. ఇరు దేశాలూ చర్చలకు సిద్ధపడాలని పిలుపునిచ్చారు. సరిగ్గా నాటో 75 యేళ్ల ఉత్సవాల సందర్భంలో రష్యా పర్యటనను ఎంచుకున్నందుకు అమెరికా ఆగ్రహించింది.అయితే ఎడతెగకుండా సాగుతున్న ఈ యుద్ధానికి ముగింపు పలకడమెలా అన్నది దానికి బోధపడటం లేదు. తన మద్దతుతో, పాశ్చాత్య దేశాల సహకారంతో 3, 4 నెలల్లో రష్యాను ఉక్రెయిన్ అవలీలగా జయిస్తుందన్న భ్రమ మొదట్లో అమెరికాకు ఉంది. కానీ రోజులు గడిచేకొద్దీ అది కొడిగట్టింది. నిరుడు ఫిబ్రవరిలో శాంతి సాధన పేరుతో చైనా ఒక ప్రతిపాదన చేసింది. కానీ అందులో రష్యావైపే మొగ్గు కనబడుతోందన్న విమర్శలొచ్చాయి. పైపెచ్చు చైనా అధికారిక మీడియా మొదటి నుంచీ రష్యాను వెనకేసుకొస్తోంది.ఇలాంటి సమయంలో భారత్ దౌత్యంపై ఆశలేర్పడటం సహజం. అయితే పరస్పరం తలపడుతున్న వైరి పక్షాలు మానసికంగా చర్చలకు సిద్ధపడితే తప్ప ఎవరి ప్రయత్నాలైనా ఫలించే అవకాశాలుండవు. ముఖ్యంగా ఈ యుద్ధంలోని నిరర్థకతను రష్యాతో పాటు అమెరికా, యూరొప్ దేశాలు గుర్తించాల్సివుంది. ఆ తర్వాతే ఉక్రెయిన్ దూకుడు తగ్గుతుంది. ఆ మాటెలావున్నా మోదీ పర్యటన మన విదేశాంగ విధానానికి కొత్త బాట పరిచింది.

# జిల్లా స్థాయి క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలకు బహుమతులు ప్రధానం



రాయల్ జర్నలిజం (రాయచోటి) ఆగస్టు 24: ఏఐఎస్ఎఫ్ 89వ వార్షికోత్సవాల సందర్భంగా ఆగస్టు 21 నుండి 24 వరకు అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాల విజేతలకు రాష్ట్ర రవాణా ,యువజన మరియు క్రీడ శాఖ మాత్యులు గౌరవనీయులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పాఠశాల పిల్లలలో శారీరక, మానసిక అభివృద్ధి కోసం క్రీడలను ఏర్పాటు చేయడం అభినందించ విషయం అని దాతల సహకారంతో ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా శుభదాయకం అన్నారు .అంతే కాకుండా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లో మరియు కళాశాల యందు కచ్చితంగా 45 నిమిషాల నుంచి ఒక గంట వరకు క్రీడలను ఒక పాఠ్యాంశంగా ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం మునుముందు చర్యలు తీసుకుంటుందని చెప్పారు. దీనివలన పిల్లలు మానసికంగా, శారీరకంగా వృద్ధి చెందుతారని ఈ విషయంలో తల్లిదండ్రులు కూడా చొరవ తీసుకోకుంటే క్రీడలను ప్రోత్సహించిన వారు అవుతారని చెప్పడం జరిగింది. క్రీడలను నిర్వహించిన ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు ని మంత్రిఈ సందర్భంగా అభినందించి రాబోయే రోజులలో విద్యార్థిని, విద్యార్థుల కొరకు మంచి కార్యక్రమాలకు నా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని పేర్కొనడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ విద్యార్థుల గురించి మంత్రి తోడ్పాటు గురించి చక్కగా ప్రసంగించడం జరిగింది. పిల్లల్లో శారీరక దృఢత్వం పెంపొందించాలంటే క్రీడలు చాలా ముఖ్యమని చెప్పడం జరిగింది. క్రమంగా క్రీడలలు ఆడుతూ రాణిస్తూ రాబోవు రోజుల్లో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి భారతదేశానికి పేరు ప్రఖ్యాతుల తో పాటు పథకాలను కూడా తీసుకురావాలని వారు తెలిపారు. తర్వాత క్రీడా మరియు సాంస్కృతిక కార్యక్రమాలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను మంత్రి చేతుల మీదుగా ప్రధానం చేయడం జరిగింది. వ్యాయామ ఉపాధ్యాయులు కార్యనిర్వాహకులు వీరాంజనేయులు , మరియు ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావును క్రీడలను చక్కటి సమయంతో జరిపారని ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఈ నాలుగు రోజులపాటు క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలకు విద్యార్థిని, విద్యార్థులకు భోజన మరియు ఇతర సౌకర్యాలను కల్పించినటువంటి మడితాటి శ్రీనివాసరెడ్డి ని మరియు బహుమతులు ప్రధానం చేసిన దాతలు లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ (సుండుపల్లి) డైరెక్టర్ నాగేశ్వరావు ని, మరియు జ్ఞానాంబిక బాలికల జూనియర్ కళాశాల (రాయచోటి) డైరెక్టర్ రాజారెడ్డి ని వారు అభినందిస్తూ ఇలాంటి దాతలు ఉన్నంతవరకు మంచి కార్యక్రమాలు నిర్వహించు వచ్చునని ప్రత్యేకంగా అభినందించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త కోడి శ్రీనివాసులు రెడ్డి , ప్రైవేట్ కళాశాలల రాష్ట్ర అధ్యక్షుడు మదన్మోహన్ రెడ్డి , శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజిఎం ఉమ్మడి కడప జిల్లా రమణ ,మానవతా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు ప్రతిభ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ శివగంగ రెడ్డి , రాయుడు కాలనీ టిడిపి యువ నాయకులు రంజిత్ రాయల్ , ప్రభుత్వ పాఠశాల చైర్మన్ అజాస్ , సుండుపల్లి టిడిపి నాయకులు మంత్రి శివారెడ్డి , భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుక్కే విశ్వనాథ నాయక్ , వ్యాయామ ఉపాధ్యాయ సంఘం నాయకులు నరసరాజు , ఏఐఎస్ఎఫ్ రాయచోటి నియోజకవర్గం నాయకులు రఘుపతి సతీష్ నాయక్ శ్రీధర్ నాయక్ నాగార్జున మనీ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రీ హోల్డ్ భూముల రిజిస్ట్రేషన్ల రీ వెరిఫికేషన్ ప్రక్రియను ప్రభుత్వ నిబంధనల మేరకు పక్కాగా చేయాలి

- రాష్ట్రంలో ఆరు జిల్లాలోని ఆరు మండలాలలో పైలట్ ప్రాజెక్టుగా ఫ్రీ హోల్డ్ భూముల రిజిస్ట్రేషన్ల రీ వెరిఫికేషన్
- జిల్లాలోని వీరబల్లి మండలం పైలెట్ మండలంగా ఎంపిక
- వారంలోగా రీ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలి
- రాష్ట్ర భూ పరిపాలన శాఖ అదనపు కమిషనర్ ఎన్.ప్రభాకర్ రెడ్డి




రాయల్ జర్నలిజం (రాయచోటి) ఆగస్టు 24 : ఫ్రీ హోల్డ్ భూముల రిజిస్ట్రేషన్ల రీ వెరిఫికేషన్ ప్రక్రియను ప్రభుత్వ నిబంధనల మేరకు పక్కగా చేయాలని రాష్ట్ర భూ పరిపాలన శాఖ అదనపు కమిషనర్ ఎన్.ప్రభాకర్ రెడ్డి సంబంధిత రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం రాయచోటి కలెక్టరేట్లోని మినీ వీసీ హాలులో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆధ్వర్యంలో. సబ్ కలెక్టర్లు, ఆర్డీవో, రెవెన్యూ అధికారులతో రాష్ట్ర భూ పరిపాలన శాఖ అదనపు కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలంలో ఫ్రీ హోల్డ్ భూముల రిజిస్ట్రేషన్లపై జరుగుతున్న రీ వెరిఫికేషన్ ప్రక్రియకు సంబంధించి చేపట్టిన చర్యల గురించి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి వివరించారు. ఇందులో భాగంగా ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి వీరబల్లి మండలంలో ఫ్రీ హోల్డ్ కు సంబంధించి 296 రిజిస్ట్రేషన్ లను విచారణ చేయడం జరుగుతోందని, ఇప్పటివరకు 161 రిజిస్ట్రేషన్ల సర్వే నంబర్లను క్షేత్రస్థాయిలో విచారణ చేయడం జరిగిందన్నారు. మిగిలిన వాటిని వేగవంతంగా పరిశీలన పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు.అనంతరం రాష్ట్ర భూ పరిపాలన శాఖ అదనపు కమిషనర్ మాట్లాడుతూ. ఫ్రీ ఓల్డ్ భూముల రిజిస్ట్రేషన్లలో పలు అక్రమాలు జరిగినట్లు ప్రభుత్వానికి పలు ఫిర్యాదులు అందడం జరిగింది. ఈ మేరకు రాష్ట్రంలోని అన్నమయ్య, వైయస్సార్ కడప, చిత్తూరు, తిరుపతి, సత్యసాయి, ప్రకాశం ఆరు జిల్లాలలోని ఆరు మండలాలను పైలట్ ప్రాజెక్టుగా తీసుకొని ఫ్రీ హోల్డ్ భూముల రిజిస్ట్రేషన్లను రీ వెరిఫికేషన్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అన్నమయ్య జిల్లాలో వీరబల్లి మండలాన్ని పైలట్ మండలంగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రాజెక్టుకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన నిబంధనల మేరకు పారదర్శకంగా రీ వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఇందులో ఎవరి ఒత్తిడికి గురికారాదని సూచించారు. రికార్డ్స్ ఆఫ్ రీ వెరిఫికేషన్ కు సంబంధించి ఒక నిర్దిష్టమైన ప్రొఫార్మా ఇవ్వడం జరిగిందని, సదరు ప్రొఫార్మా లోని అన్ని అంశాలకు సంబంధించి పూర్తిస్థాయిలో విచారణ చేసి నివేదికను సమర్పించాలన్నారు. పైలట్ మండలంగా ఎంపికైన వీరబల్లి మండలంలో ఇంకనూ రీ వెరిఫికేషన్ చేయాల్సిన 135 రిజిస్ట్రేషన్ లను నిబంధనల మేరకు క్షేత్రస్థాయిలో వెంటనే విచారణ చేసి వారంలోగా నివేదిక సమర్పించాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, సబ్ కలెక్టర్లు మేఘాస్వరూప్, నైదియా దేవి, ఆర్డీవో రంగస్వామి, తాసిల్దార్లు, వీఆర్వోలు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులుగా రవీంద్రుడు, నియోజకవర్గ ఇన్చార్జిగా నరేన్ రెడ్డి



రాయల్ జర్నలిజం (చెన్నూరు ) ఆగస్టు,24, : వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులుగా పోచమ రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, కమలాపురం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జిగా పోచమరెడ్డి నరేన్ రామాంజులరెడ్డిని వైఎస్ఆర్సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నియమించడం పట్ల ఆ పార్టీ మండల నాయకురాలు దాదిరెడ్డి భాగ్యమ్మ హర్షం వ్యక్తం చేశారు. ఈ నియామకాలను పురస్కరించుకుని ఆమె కడప వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డికి, కమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ పోచమ రెడ్డి నరేన్ రామాంజనేయ రెడ్డికి పుష్ప గుచ్చాలు ఇచ్చి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించినట్లు ఆమె తెలిపారు, ఈ సందర్భంగా ఆమె చెన్నూరులో విలేకరులతో మాట్లాడుతూ, జిల్లాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఈ నియామకాలతో నూతన ఉత్సాహాన్ని ఇచ్చినట్లు అయిందని ఇది పార్టీ శ్రేణులకు ఒకింత ఉత్సాహం కలిగించే అంశమని ఆమె తెలియజేశారు. కమలాపురం నియోజకవర్గంలో యువ నాయకులు నరేన్ రామాంజుల రెడ్డి నేతృత్వంలో పార్టీ బలోపేత దిశగా సాగుతుందని, వైయస్సార్ సిపి లో ఉన్న ప్రతి నాయకునికి ప్రతి కార్యకర్తకు, ప్రతి అభిమానికి ఆయన భరోసానివ్వడమే కాకుండా, అందరికీ అండదండగా ఉంటూ పార్టీని మరింత ఉత్సాహంగా ముందుకు తీసుకెళ్తారని తెలిపారు. రాబోవు రోజుల్లో పార్టీ బలోపేతం కావడమే కాకుండా, కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు మేలు జరిగే విధంగా యువ నాయకులు నరేన్ రెడ్డి తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఇదే ఉత్సాహంతో పార్టీ శ్రేణులు మరింత ముందుకు వెళ్లడం జరుగుతుందని పార్టీ బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందని ఆమె తెలియజేశారు.

# శివాజీ నగర్ గ్రామంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



రాయల్ జర్నలిజం,(చింతకొమ్మదిన్నె.) ఆగస్టు, 24 : కడప పులివెందుల రహదారిలోని చింతకొమ్మదిన్నె మండలం శివాజీ నగర్ గ్రామంలో ఆకాశవాణి కేంద్రం ప్రక్కన వెలసిన శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం మూడో వారం కావడంతో ఆలయ కమిటీ నిర్వాహకులు తెల్లవారుజామున ఆంజనేయ స్వామికి అభిషేక పూజలు నిర్వహించారు. చింతకొమ్మదిన్నె. పెండ్లిమర్రి. వల్లూరు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. యోగివేమన విశ్వవిద్యాలయం ఉద్యోగులు విద్యార్థులు ఆంజనేయ స్వామి ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి మహా అన్న సంతర్పణ ఏర్పాటు చేశారు. భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు దగ్గర ఉండి అన్నసంతర్పణ నిర్వహించారు.

# బురకాయలకోట ఎస్సీ కాలనీలో మెడికల్ క్యాంపు నిర్వహణ



రాయల్ జర్నలిజం ఆగస్టు 24 (తంబళ్లపల్లె ): నియోజకవర్గం ములకలచెరువు మండలం బురకాయల కోటలో డాక్టర్ ఏ లోకేష్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందితో కలిసి బుకాయలకోట ఎస్సీ కాలనీలో శనివారం మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఎస్సీ కాలనీ వాసులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ తో పాటు ఆర్ శివమ్మ ఏఎన్ఎం జి ప్రియాంక ఎమ్ ఎల్ హెచ్ పి మరియు ఆశా వర్కర్లు పాల్గొన్నారు

# అన్నదానం గొప్ప పుణ్య కార్యం



రాయల్ జర్నలిజం (రాయచోటి) ఆగస్టు 24: అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్ప పుణ్య కార్యక్రమని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం రాయచోటి పట్టణం, కొత్తపేట శివ రామాలయం నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి . అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.పవిత్రమైన శ్రావణ మాసంలో దాతలు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.ఇలా ప్రతి ఒక్కరు భక్తి భావం అలవర్చుకొని సమజానికి ఉపయోగపడే మంచి పనులు చేయాలని ఆయన ఆకాంక్షించారు.

# వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ



రాయల్ జర్నలిజం (లక్కిరెడ్డిపల్లి) : తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ డాక్టర్ సేల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ షఫి నాయక్ ఆధ్వర్యంలో రవాణా మరియు యువజన క్రీడల శాఖ మంత్రులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వారి సతీమణి హరితమ్మ వివాహ వార్షికోత్సవం సందర్భంగా బండపల్లి ప్రేమాలయం వృద్ధాశ్రమంలో వృద్ధులకు 200 మందికి పండ్లు పంపిన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ షఫీ నాయక్ మాట్లాడుతూ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వివాహ వార్షికోత్సవం సందర్భంగా వృద్ధులకు పండ్లు పొలాలు పంపిణీ చేయడం ఆనందంగా ఉందని భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని మంత్రి ఆయు ఆరోగ్యంతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు ఈ కార్యక్రమంలోడాక్టర్ షఫీ నాయక్ రాజంపేట పార్లమెంట్ డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి, వై రవీంద్రనాథ్ దేపాప, నాయకులు, కావలి ఆంజనేయులు తెదేపా జిల్లా పరిషత్ బాలికల పాఠశాల కమిటీ చైర్మన్ చైర్మన్ గంగాధర్, నాయకులు, షేక్ మస్తాన్, చంద్ర, షేక్ ఇమ్రాన్, సాదిక్, రఫీక్ భాష, ఈశ్వర్ , మహేశ్వరి

# పోలీస్ సేవలను మరింత చేరువ చేసే విధంగా కృషి

రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఆగస్టు 24 : తుషార్ డూడి జిల్లా పోలీస్ శాఖను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు, ఫ్రెండ్లీ పోలీస్ సింగ్ ను సమర్థవంతంగా అమలు చేసేందుకు, గ్రామీణ ప్రాంతాల ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించడం కోసం "పల్లె నిద్ర" అను వినూత్న కార్యక్రమాన్ని చేపట్టినారు. ఎస్పీ ఆదేశాలతో ఆగష్టు 23/24 న రాత్రి ఎస్సై ఆపై స్థాయి పోలీస్ అధికారులు వారి పరిధిలోని గ్రామాలలో "పల్లెనిద్ర" కార్యక్రమాన్ని చేపట్టినారు. స్థానిక ప్రజలతో సమావేశం నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అసాంఘిక కార్యకలాపాల గురించిన సమాచారం సేకరించికున్నారు. పాత నేరస్తులు, చెడు నడత కలిగిన వ్యక్తుల యొక్క గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలో అడిషనల్ ఎస్పి టి.పి.విఠలేశ్వర్ చందోలు గ్రామంలోని హరిజనవాడ నందు, చీరాల డిఎస్పి పి.జగదీష్ నాయక్ చీరాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామాపురం గ్రామం నందు "పల్లెనిద్ర" కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీస్ శాఖను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు "పల్లెనిద్ర" అనే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. పల్లె నిద్ర అనేది పోలీస్ అదికారులు, సిబ్బంది గ్రామాల్లోనే రాత్రి పూట ఉండి, ప్రజలతో నేరుగా మాట్లాడటానికి, వారి సమస్యలను



తెలుసుకోవడానికి, సమకాలీన సమస్యలకు తక్షణ పరిష్కారాలు కనుగొనడానికి, చెడు నడత కలిగిన వ్యక్తులు యొక్క సమాచారం తెలుసుకోవడానికి, గ్రామ పరిధిలో నివాసముంటున్న కొత్త వ్యక్తులు, అనుమానితుల వివరాలను సేకరించేందుకు, స్థానికంగా వున్న స్థల వివాదాలు, వర్గ విభేదాలను తెలుసుకొనేందుకు, పేకాట కోడిపందాలు ఇతర అసాంఘిక కార్యకలాపాలను కట్టడం చేసేందుకు నిర్వహిస్తున్న ఒక ప్రత్యేకమైన కార్యక్రమమని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పోలీసు అధికారులు వారి పరిధిలోని గ్రామాలు/వర్డులలో రాత్రిపూట బసచేసి ఆ గ్రామంలోని ప్రజలతో సమావేశమై ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాల గురించి, సైబర్ నేరాల గురించి వివరించి వాటి బారిన పడకుండా ఏ విధంగా అప్రమత్తంగా వ్యవహరించాలి అను విషయాల గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. గ్రామ పరిధిలో ఏవైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నా, గంజాయి ఇతర మత్తు పదార్థాల గురించిన సమాచారాన్ని ప్రజల వద్ద నుండి సేకరించి, ఆ గ్రామంలో శాంతిభద్రతలపరంగా ఉన్న సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. చెడు నడత కలిగిన వ్యక్తుల యొక్క గృహాలను, గతంలో నేరాలకు పాల్పడిన వ్యక్తుల యొక్క గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసి వారు మరల ఎటువంటి నేరాలకు పాల్పడకుండా కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. "పల్లె నిద్ర" కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వారి గ్రామ పరిధిలో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాల గురించిన సమాచారాన్ని, చెడు నడత కలిగిన వ్యక్తులు, కొత్త వ్యక్తుల యొక్క కదలికలను గురించిన సమాచారం పోలీస్ శాఖకు తెలియపరచాలన్నారు. జిల్లాలో శాంతి భద్రతలను సమర్థవంతంగా పరిరక్షించేందుకు కృషి చేస్తున్న పోలీస్ శాఖకు ప్రజల సహకారం తోడైతే మరింత సమర్ధవంతంగా నేరాలను, అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేయడానికి అవకాశం ఉంటుందన్నారు.

# ఎరువుల దుకాణాల మీద లీగల్ మెట్రాలజీ శాఖ తనిఖీలు



రాయల్ జర్నలిజం ( వినుకొండ ) ఆగస్టు 24 : పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలో శనివారం లీగల్ మెట్రోలజీ శాఖ అధికారులు తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో ఎరువులు బస్తాలు తూకం వేసి చూడగా తూకంలో వ్యత్యాసాలు ఏమీ లేవని, మరొక ఎరువు దుకాణంలో రైతుల దగ్గర యూరియా బస్తాల పై అధిక ధరలు వసూలు చేస్తున్నారని తెలియడంతో ఆ దుకాణం మీద కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. రైతులకు ఎరువులు విక్రయిస్తున్నప్పుడు రసీదు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు.

# కేటీఆర్ స్కూల్లో ముందస్తు కృష్ణాష్టమి సంబరాలు



రాయల్ జర్నలిజం ( కనిగిరి ) ఆగస్టు 24 : కేటీఆర్ స్కూల్లో ముందస్తు కృష్ణాష్టమి సంబరాలు స్థానిక కేటీఆర్ స్కూల్లో ముందస్తు కృష్ణాష్టమి సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ కార్యక్రమానికి స్కూల్ చైర్మన్ కుందురు తిరుపతి రెడ్డి, కరస్పాండెంట్ సూరా రఘురామిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు సంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూ భక్తి మార్గంలో నడవాలని సూచించారు. అలాగే కరస్పాండెంట్ మాట్లాడుతూ కృష్ణాష్టమి పండుగ యొక్క ప్రాధాన్యతను తెలియజేశారు. తదనంతరం చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికమ్మల వేషధారణతో చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆనందపరిచాయి. చివరిగా ఉట్టి కొట్టడం ఈ కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణగా నిలిచింది. చిన్నారుల ఆనందోత్సాహాలతో ఆవరణమంతా పండుగ వాతావరణం నెలకొంది. పై కార్యక్రమానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అస్వస్థతకు గురైన విద్యార్థులు



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఆగస్టు 24 : బాపట్ల కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థులకు అస్వస్థతకు గురయ్యారు. కాఫీ పొడి, ఉప్పు, శానిటైజర్ ను ఓ విద్యార్థిని మిశ్రమంగా చేసింది. ఆ మిశ్రమాన్ని వాసన చూసిన 20 మందికి విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఊపిరి ఆడకపోవడంతో పలువురు ల్యాబ్ నుంచి బయటకు పరుగులు తీశారు. ఉపాధ్యాయులు వెంటనే వారిని స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న జిల్లా సంయుక్త కలక్టర్ సుబ్బారావు ఏరియా వైద్యశాలకు చేరుకొని అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించారు. అనంతరం వారికి మెరుగైన వైద్య సేవలను అందించాలని వైద్యులకు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనారోగ్యానికి గురైన విద్యార్థుల ఆరోగ్యం మెరుగ్గానే ఉందని, త్వరలో కోలుకుంటారని తెలిపారు.

# పౌరులకు వేగవంతంగా రెవెన్యూ సేవలను అందించాలి

## బాధ్యతాయుతంగా విధులను నిర్వర్తించాలి


## చిత్తశుద్ధితో ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలి: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

రాయల్ జర్నలిజం (రాయచోటి )ఆగస్టు 24: పౌరులకు వేగవంతంగా రెవెన్యూ సేవలను అందించాలి. బాధ్యతాయుతంగా విధులను నిర్వర్తించి రెవెన్యూ శాఖకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్ నుండి సబ్ కలెక్టర్లు, ఆర్డీఓ, మండల తాసిల్దార్లు, రెవిన్యూ సిబ్బందితో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రెవిన్యూ సర్వీసులలో భాగంగా. మ్యుటేషన్స్, నాలా కనెక్షన్స్, నీటి పన్ను, మీసేవ, ఏపీ సేవ, కుల ధ్రువీకరణ పత్రాల సుమోటో రీ వెరిఫికేషన్ కేసుల ప్రగతి, ఫ్రీ హోల్డ్ భూముల రీ వెరిఫికేషన్, భూ ఆక్రమణల తొలగింపు, అభివృద్ధి కార్యక్రమాలకు భూమి కేటాయింపులు తదితర అంశాలలో డివిజన్, మండల స్థాయి రెవిన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. గ్రామ, మండల, డివిజన్ పరిధిలో చిత్తశుద్ధితో ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. పౌరులకు అవసరమైన రెవెన్యూ సేవలను వేగవంతంగా అందజేసి రెవెన్యూ శాఖకు మంచి పేరు తీసుకురావాలన్నారు. నిర్దిష్ట కాల పరిమితిలోగా సమస్యల పరిష్కారానికి తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలి. బియాండ్ ఎస్ఎల్ఏ పరిధిలోకి అర్జీలు వెళ్లరాదని సూచించారు. జిల్లాలో ఫ్రీ హోల్డ్ భూముల రిజిస్ట్రేషన్ల రీ



వెరిఫికేషన్, కుల ధృవీకరణ పత్రాల సుమోటో రీ వెరిఫికేషన్ కేసులను క్షేత్రస్థాయిలో పారదర్శకంగా విచారణ చేసి పరిష్కరించాలన్నారు. మ్యుటేషన్స్ అంగీకారం లేదా తిరస్కారాలను ప్రభుత్వం జారీ చేసిన నిబంధన ప్రకారం పక్కాగా చేయాలి. మ్యుటేషన్స్ కొరకు అభ్యర్థన అందిన వెంటనే ఆన్లైన్ లో ఫారం 8 జనరేట్ చేయాలి. పిదప క్షేత్రస్థాయిలో పారదర్శకంగా విచారణ చేసి సమస్యలను పరిష్కరించాలని చెప్పారు. వివిధ అంశాలలో పలు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, మదనపల్లి రాజంపేట సబ్ కలెక్టర్ మేఘస్వరూప్, నైదియా దేవి, ఆర్డీవో రంగస్వామి, మండల తాసిల్దార్లు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మండల ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన రవీంద్రారెడ్డి



రాయల్ జర్నలిజం ( బేస్తవారిపేట ) ఆగస్టు 24 : బేస్తవారిపేట మండల ఎస్సైగా రవీంద్రారెడ్డి శనివారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అరవింద రెడ్డి మాట్లాడుతూ గతంలో ఇక్కడ పనిచేసిన అనుభవంతో ఇక్కడి పరిస్థితుల్లో తెలుసు కాబట్టి ఆ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తామని ఆయన అన్నారు శాంతి భద్రతలను. ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు అసాంఘిక కార్యకలాపాలపై మట్కా జూదం గంజాయి అక్రమ మద్యం రవాణా వాటిపై ప్రత్యేక నిఘా ఉంచడం జరుగుతుందన్నారు.

# కేంద్రీయ విద్యాలయంలో జరిగిన ఘటన దురదృష్టకరం




రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఆగస్టు 24 : సూర్యలంక కేంద్రీయ విద్యాలయంలో జరిగిన ఘటన దురదృష్టకరమని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు పేర్కొన్నారు. బాపట్ల సూర్యలంక కేంద్రీయ విద్యాలయంలో ప్రయోగం వికటించి విషవాయువు వెలువడి 25 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన సమాచారాన్ని తెలుసుకున్న వెంటనే బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ స్పందించారు. జిల్లా కలెక్టర్ వెంకట్ మురళికి, జెసి సుబ్బారావుకి ఫోన్ చేసి ప్రాంతీయ వైద్యశాలలో విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే కోరారు. ఘటనకు గల కారణాలపై ఆరా తీశారు. విద్యార్థులకు సత్వర వైద్యం అందించి వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రాంతీయ వైద్యశాల సూపరింటెండెంట్ సిద్ధార్థ ను ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వారికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారు.

# భక్తులతో కిటకిటలాడిన గవి తిమ్మరాయ స్వామి ఆలయం

- శ్రావణమాసం మూడో శనివారం కావడంతో క్యూ లైన్ లో బారులు తీరిన భక్తి కోటి
- శ్రీ వీరమంగమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన..
- ఆలయం వద్ద భారీగా అన్నదాన కార్యక్రమం



(రామసముద్రం) ఆగస్ట్ 24రాయల్ జర్నలిజం: రామసముద్రం మండలం, దిన్నిపల్లి సమీపంలోని గెవి తిమ్మరాయ మోరు కొండ వద్ద శ్రావణమాసం మూడో శనివారం సందర్భంగా అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కులశేఖర్ బటర్ స్వామి వారికి ఉదయాన్నే అభిషేకాలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. స్వామివారి దర్శనం కోసం కర్ణాటక తమిళనాడు చిత్తూరు జిల్లా అన్నమయ్య జిల్లా తిరుపతి జిల్లాల నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చారు. స్వామి వారి దర్శనం కోసం ప్రత్యేక ఏర్పాట్లను చేశారు క్యూ లైన్ లను ఏర్పాటు చేసి తాగునీటి వసతి కల్పించారు. ఎస్ చంద్రశేఖర్ ఎలాంటి అవాచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ బందోబస్తు భారీగా ఏర్పాటు చేశారు. ఆదర్శ పాఠశాల విద్యార్థులు దాదాపు 50 మందికి పైగా స్వామివారి ఆలయం వద్ద సేవలందించారు. ఈ సందర్భంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత,డాక్టర్ శోభారాజు, వల్లాల వాలీరాజు వంశీయులు శ్రీ వీరమంగమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరమంగమ్మ వంశీయులు అనంతపురం జిల్లా సీఐ వి. శ్రీధర్,వేణుగోపాల్ రాజు, విశ్వనాథరాజు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఉగాది పండుగ రోజున అమ్మవారికి ఒక్క పొద్దున వచ్చి అమ్మ వారికి బట్టలు పెట్టి మొక్కలు చెల్లించుకుంటామన్నారు. శ్రావణమాసం 3వ శనివారం, 4వ శనివారం అమ్మవారి ఆలయానికి ఇరువురు వంశీయులు ఆడబిడ్డలు ఉదయం వచ్చి తలిగన్నం (పొంగల్ )నైవేద్యం సమర్పించడం జరుగుతుందన్నారు. అమ్మవారికి నూతన వస్త్రాలు, వడిబాలు కట్టి ప్రసాదాలతో అమ్మవారికి మొక్కలు చెల్లించుకున్నట్లు తెలిపారు. వీరమంగమ్మ పేరున భక్తులకు ఇరువురు కుటుంబ సభ్యులచే భారీ స్థాయిలో అన్నదానం నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఆలయం దగ్గర కళాకారులు భజన కార్యక్రమాలు స్వామి వారి కీర్తనలు ఆలపించారు. రామసముద్రం శ్రీ వెంకటేశ్వర టు వీలర్స్ సర్వీసెస్ వారు వెంకటేష్ ఆధ్వర్యంలో తాగునీటి వసతిని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభల నిర్వహణలో చరిత్ర సృష్టించిన కూటమి చరిత్ర



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఆగస్టు 24 : రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు 13,326 పంచాయితీలలో గ్రామసభలు నిర్వహించి ఎన్డీఏ కూటమి చరిత్ర సృష్టించిందని జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికులు గోగన ఆది శేషు అన్నారు. శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆదిశేషు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు శుక్రవారం జరిగిన గ్రామ సభలు రాష్ట్రంలో 13,326 పంచాయితీల్లో గత 33 సంవత్సరాలు ఎన్నడు చూడని విధంగా ఒకేసారి రాష్ట్రమంతటా గ్రామ సభలు నిర్వహించడం జరిగిందన్నారు. గ్రామాల అభివృద్ధి కొరకు సిసి రోడ్లు, డ్రైన్ నిర్మాణం, స్మశాన వాటికలు, మంచినీటి చెరువులు వంద రోజుల ఉపాధి హామీ పథకం ఇలా అనేక అంశాలపై తీర్మానాలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్డీఏ కూటమి మంత్రులకు, ఎమ్మెల్యేలకు, ఎంపీలకు, నాయకులకు, ప్రభుత్వ అధికారులకు, ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# సమతా సైనిక్ దళ్ ఏర్పాటు



( రామసముద్రం)ఆగస్టు 24 రాయల్ జర్నలిజం: రామసముద్రం మండల కేంద్రంలోని దిగవ హరిజనవాడ సీనియర్ దళిత నాయకులు జై రాజ్ దళితుల శ్రేయస్సుకోసం ఒక సంస్థను రూపొందించి సమతా సైనిక్ దళ్ నామకరణం చేయబోతున్నారు. కావున ఈ కార్యక్రమానికి ఉదయం 9 గంటలకు రామసముద్రం దిగువ హరిజనవాడ అంబేద్కర్ విగ్రహం వద్ద జరగబోవు కార్యక్రమానికి సమతా సైనిక్ దళ్ సభ్యులతో పాటు అందరు సభ్యులు హాజరు కావలసిందిగా కోరారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు విచ్చేసి విజయవంతం చేయాలని తెలిపారు.

# మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన భాను ప్రతాప్

రాయల్ జర్నలిజం,ఏలూరు,,ఆగస్టు 24 :నగర మున్సిపల్ కమిషనర్ గా ఏ. భాను ప్రతాప్ శనివారం ఉదయం ఆయన చాంబర్లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం మున్సిపల్ శాఖ కమిషనర్ గా విచ్చేసినట్లుతె లిపారు. శాసనసభ్యులు బడేటి చంటి, మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. నగరంలోని డ్రైనేజీలు తాగునీటి సమస్య వివిధ విభాగాల సమస్యలను పరిష్కరిం చేందుకు కృషి చేస్తానన్నారు. అదేవిధంగా అనధికార లేఔట్ లు సమీక్ష చేస్తానని తెలిపారు. నగర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని, ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అంతేకాకుండా నగరంలో పారిశుధ్య సమస్య లేకుండా ఏలూరు నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రణాళిక ఏర్పాటు చేసుకొని ముందడుగు వేస్తారని తెలిపారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్ కు కార్యాలయంలోని సిబ్బంది పుష్పగుచ్చాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ కె . వెట్రి సెల్వి ని నగర పాలక సంస్థ కమిషనర్ భాను ప్రతాప్ కలిసి పూల మొక్క ను అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# వీడు మామూలోడు కాదు, సీఎం జిల్లాలో ఆడవాళ్లకు గాజులు, మగాళ్లకు మందు

అమరావతి : ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు నెలలకు పైగా అయ్యింది. ఆంధ్రప్రదేశ్ లో గత వైసీపీ ప్రభుత్వం ఇంకా ఉందని కొంతమంది ఊహల్లో ఉన్నారు.ప్రభుత్వం మారినా కొంతమంది వారి పద్ధతి మాత్రం మార్చుకోకుండా అక్రమ వ్యాపారాలు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ లో గత వైసీపీ ప్రభుత్వం హయాంలో విపరీతంగా మద్యం ధరలు పెరిగిపోవడంతో పొరుగు రాష్ట్రాల మధ్యం తాగడానికి మందుబాబులు అలవాటు పడ్డారు.కర్ణాటక, తమిళనాడు, రాష్ట్రాల నుండి అక్రమంగా ఆంధ్రప్రదేశ్ కు మద్యం తరలిస్తున్న కొందరు వ్యక్తులు లిక్కర్ వ్యాపారం చేస్తున్నారు. ఎవరికి ఎలాంటి అనుమానం రాకుండా లిక్కర్ వ్యాపారం చేస్తున్న ఓ వ్యక్తిని చిత్తూరు జిల్లా పోలీసులు పట్టుకున్నారు. పట్టపగలు గ్రామం గ్రామం తిరుగుతూ మహిళలు గాజులు అమ్ముతున్న ఆ వ్యక్తి మగాళ్లకు మాత్రం కర్ణాటక మద్యం విక్రయిస్తున్నాడు.స్కూటర్ లో ఒక బాక్స్ కట్టుకుని దానిపైన గాజుల బాక్స్ పెట్టుకొని గాజులమ్మ గాజులో అంటూ ఊరు తిరుగుతూ మహిళలు కనపడితే వారికి గాజులు చూపిస్తున్నాడు. మహిళలతో బేరమాడి గాజులు విక్రయిస్తున్న ఆ వ్యక్తి గ్రామ శివారులో ఉన్న మగాళ్లతో మాట్లాడి కర్ణాటక మద్యం విక్రయిస్తున్నాడు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సొంత జిల్లా చిత్తూరులో ఇప్పటికీ కర్ణాటక మద్యం విచ్చలవిడిగా విక్రయిస్తున్నారని వెలుగు చూసింది.చిత్తూరు జిల్లాలోని గంగవరం మండలం నల్లసానిపల్లె గ్రామం సమీపంలో సుబ్రహ్మణ్యం అనే వ్యక్తి పట్టపగలు బైకులో వెళుతుండగా గస్తీ తిరుగుతున్న పోలీసులు అతని బైక్ ఆపారు. తాను గాజులు వ్యాపారం చేస్తున్నానని, మహిళలకు గాజులు అమ్మడానికే ఊరు ఊరు తిరుగుతున్నానని సుబ్రహ్మణ్యం పోలీసులకు చెప్పాడు. కావాలంటే మీరే చూడండి సార్ అంటూ బైక్ పైన కట్టిన బాక్స్ లోని గాజులను పోలీసులకు చూపించాడు. తాను మహిళలకి గాజులు అమ్ముతున్నానని, చాలా సంవత్సరాలుగా ఇదే వ్యాపారం చేస్తున్నానని సుబ్రహ్మణ్యం పోలీసులకు చెప్పాడు. అయితే అప్పటికే సుబ్రమణ్యం గురంచి కొందరు పోలీసులకు సమాచారం ఇచ్చేశారు.సుబ్రమణ్యం గురించి అప్పటికే అసలు మ్యాటర్ పోలీసులకు తెలిసింది. పోలీసులు మాత్రం కింద బాక్స్ లో ఏముందో చూపించమని సుబ్రమణ్యంను ప్రశ్నించారు. కింద బాక్స్ లో కూడా గాజులే ఉన్నాయని, తాను గాజుల వ్యాపారం తప్పా ఏమి చేయనని సుబ్రహ్మణ్యం పోలీసులకు చెప్పాడు. పోలీసులు బలవంతంగా గాజుల బాక్సులు కింద ఉన్న బాక్స్ ను కిందకు దించి దాన్ని పరిశీలించగా అందులో కర్ణాటకలో తయారైన టెట్రా ప్యాకెట్ల మద్యం బయటపడింది.గత మూడు నాలుగు సంవత్సరాల నుండి సుబ్రహ్మణ్యం కర్ణాటక నుండి టెట్రా ప్యాక్ మద్యం తీసుకువచ్చి గ్రామం గ్రామం తిరుగుతూ ఆ లిక్కర్ విక్రయిస్తున్నాడని పోలీసులు అన్నారు. ఆడవాళ్ళకి రంగు రంగుల గాజులు, మగాళ్లకు కర్ణాటక మద్యం విక్రయిస్తున్న మాయగాడు సుబ్రహ్మణ్యంను పోలీసులు అరెస్టు చేశారు సుబ్రహ్మణ్యం నుండి 450 ప్యాకెట్ల టెట్రా మద్యం స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని గంగవరం పోలీసులు తెలిపారు.

# ప్రయాణికుల దెబ్బకు దిగొచ్చిన మెట్రో యాజమాన్యం...ఉచిత పార్కింగ్‌పై కీలక నిర్ణయం



హైదరాబాద్ : హైదరాబాద్ మెట్రో ఉచిత పార్కింగ్ పై యాజమాన్యం కీలక నిర్ణయం తీసుకుంది. నగరంలోని నాగోల్, మియాపూర్ మెట్రో స్టేషన్ల వద్ద పెయిడ్ పార్కింగ్ నిర్ణయాన్ని యాజమాన్యం వాయిదా వేసింది.తదుపరి నిర్ణయం త్వరలోనే ప్రకటిస్తామని హైదరాబాద్ మెట్రో యాజమాన్యం ప్రకటించింది. ఇటీవల నాగోల్, మియాపూర్ మెట్రో స్టేషన్ వద్ద ఉచిత పార్కింగ్ సదుపాయం ఎత్తివేస్తూ ఎల్ అండ్ టీ హైదరాబాద్ మెట్రో యాజమాన్యం కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. మెట్రో స్టేషన్ల దగ్గర పెయిడ్ పార్కింగ్ అమలుపై ఇటీవలే మెట్రో యాజమాన్యం ప్రకటన చేసింది. ఇందులో భాగంగానే ఆగస్టు 25వ తేది నుంచి నాగోల్ మెట్రో, సెప్టెంబర్ 1 నుంచి మియాపూర్‌లో మెట్రో పార్కింగ్ లాట్లో పెయిడ్ పార్కింగ్ అమల్లోకి రానున్నట్లు తెలిపింది. మెట్రో అధికారుల నిర్ణయంపై ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.దీంతో తీవ్ర ఆగ్రహంతో ఉన్న ప్రయాణికులు పెయిడ్ పార్కింగ్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఈనెల 25న మహాధర్నాకు పిలుపునిచ్చారు. ప్రయాణికుల నుంచి అడ్డగోలుగా వసూలు చేస్తున్నారంటూ మహాధర్నాకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో ఉచిత పార్కింగ్ సదుపాయాన్ని పునరుద్ధరించాలంటూ ఆగస్టు 25వ తేదిన నాగోల్ మెట్రోస్టేషన్ వద్ద ప్రయాణికులు మహాధర్నా చేపట్టేందుకు పూనుకున్నారు.ఈ క్రమంలో మెట్రో స్టేషన్ల వద్ద పెయిడ్ పార్కింగ్ నిర్ణయంపై మెట్రో యాజమాన్యం వెనక్కి తగ్గింది. తదుపరి నోటీసులు వచ్చే వరకు ఉచిత పార్కింగ్ కొనసాగే అవకాశం కన్పిస్తోంది. అయితే, మెట్రో పెయిడ్ పార్కింగ్ విధానంపై తదుపరి నిర్ణయం త్వరలోనే ప్రకటిస్తామని ఎల్ అండ్ టీ మెట్రో యాజమాన్యం ప్రకటించింది.

# పవన్ కల్యాణ్ దెబ్బ, సినిమా చూపించిన టాస్క్ ఫోర్స్, పుష్పా సీన్ రిపీట్



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చెప్పినట్లు జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్ లో ఎర్రచందనం స్మగ్లర్లను ఏరివేస్తామని, ఇక ముందు ఎర్రచందనం జోలికి ఎవ్వరు వచ్చినా వదిలే ప్రసక్తలేదని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పదేపదే చెబుతున్న విషయం కూడా తెలిసిందే.ఇప్పుడు ఎర్రచందనం స్మగ్లర్ల మీద సంబంధిత టాస్క్ ఫోర్సు అధికారులు పంజా విసురుతున్నారు.తిరుపతి జిల్లాల్లో టాస్క్‌ఫోర్సు పోలీసులు కూంబింగ్ నిర్వహించి ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్టు చేశారు. టాస్క్‌ఫోర్సు అధికారుల ఆధ్వర్యంలో రెండు బృందాలుగా అన్నమయ్య జిల్లా బాలపల్లి, భాకారాపేట అటవీప్రాంతాల్లో కూంబింగ్ నిర్వహించారు. స్థానిక అటవీ శాఖ అధికారులతో కలిసి సిద్దలేరు నుంచి కూంబింగ్ చేపట్టారు. ఉదయం రాజంపేట డివిజన్ బాలపల్లి బీట్ పరిధిలో దాట్లు సమీపంలో కొందరు వ్యక్తులు ఎర్రచందనం దుంగలను మోసుకెళుతూ టాస్క్ ఫోర్సు సిబ్బందికి కనిపించారు.ఎర్రచందనం తరలిస్తున్న వాళ్లను చుట్టుముట్టే ప్రయత్నం చేయగా ఎర్రచందనం దుంగలను వదలేసిన నిందితులు అక్కడి నుంచి పారిపోయారు. టాస్క్ ఫోర్స్ సబ్బంది ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. తమిళనాడు కళ్లకురిచి జిల్లాకు చెందిన చంద్రశేఖర్, శంకర్, వెంగటేశన్, ఎంజీఆర్, లక్ష్మణ్, సెల్వరసు అనే నిందితులను టాస్క్ ఫోర్సు సిబ్బంది అరెస్టు చేశారు. సంఘటనా స్థలం నుంచి 25 ఎర్రచందనం దుంగలను స్వా?ధీనం చేసుకున్నారు.చంద్రగిరివైపు అటవీప్రాంతంలో మరో టీమ్ కూంబింగ్ చేపట్టింది. కల్యాణిడ్యాం నుంచి ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లను తనిఖీ చేశారు. భాకరాపేట సమీపంలోని రైల్వే బ్రిడ్జి కింద కొందరు వ్యక్తులు కారులో ఎర్రచందనం దుంగలను లోడ్ చేస్తూ అధికారులకు కనిపించారు. వారిని పట్టుకునే ప్రయత్నం చేయగా కారును స్మగ్లర్లు వేగంగా నడుపుతూ పారిపోయారు. బైక్‌లపై వెంటాడిన సిబ్బంది చంద్రగిరి క్లాక్ టవర్ వద్ద నిందితులను అడ్డుకున్నారు.కారులో పారిపోవడానికి ప్రయత్నించిన ఇద్దరిని అదుపులోకి తీసుకుని అదే కారులో ఉన్న ఏడు ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. రైల్వే బ్రిడ్జి కింద వారు వదలి వెళ్లిన ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. తమిళనాడు తిరువణ్ణామలై జిల్లాకు చెందిన రవి, రంజిత్‌ను అరెస్టు చేశామని అధికారులు తెలిపారు. తిరుపతి టాస్క్‌ఫోర్సు పోలీసస్టేషన్ లో కేసులు నమోదు అయ్యింది. తిరుపతి పరిసర ప్రాంతాల్లోని శేషాచలం అడవుల్లో నిత్యం కూబింగ్ నిర్వహిస్తున్న టాస్క్ ఫోర్స్ సిబ్బంది ఎర్రచందనం స్మగ్లర్లను పట్టుకోవడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నారు.

# హీరో గ్రూప్ నుంచి మరో ఐపీఓ.. 900 కోట్లు సమీకరించనున్న హీరో మోటార్స్




అమరావతి : హీరో గ్రూప్‌నకు చెందిన ఆటో కాంపోనెంట్ సంస్థ అయిన హీరో మోటార్స్ ప్రారంభ పబ్లిక్ ఆఫర్‌కు సిద్ధమైంది.ఈ మేరకు క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ అనుమతి కోరుతూ ప్రాథమిక పత్రాలు సమర్పించింది. ఐపీఓ ద్వారా రూ.900 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది.ఈ పబ్లిక్ ఇష్యూలో కొత్తగా రూ.500 కోట్ల విలువ చేసే షేర్లను జారీ చేయాలనుకుంటున్నట్లు ప్రాథమిక పత్రాల్లో పేర్కొంది. మరో రూ.400 కోట్ల ఈక్విటీ షేర్లను ప్రమోటర్లు ఆఫర్ ఫర్ సేల్ కింద విక్రయానికి ఉంచుతున్నట్లు తెలిపింది. కంపెనీ ప్రమోటర్లు ఓపీ ముంజల్ రూ.250 కోట్ల విలువైన షేర్లను ఓఎఫ్ఎస్ ద్వారా విక్రయించనున్నారు. ఇతర ప్రమోటర్లయిన భాగ్యోదయ్, హీరో సైకిల్స్ రూ.75 కోట్ల విలువైన షేర్లను విక్రయించనున్నారు. ప్రీ-ఐపీఓ ప్లేస్‌మెంట్‌లో మరో రూ.100 కోట్లు సమీకరించాలని యోచిస్తున్నట్లు పేర్కొంది. ఒకవేళ ఇది విజయవంతమైతే.. ఐపీఓ పరిమాణం తగ్గనుంది.దేశంలోని ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీల్లో ఒకటైన హీరో మోటోకార్ప్ ఛైర్మన్ పవన్ ముంజల్‌కు ఓపీ ముంజల్ సోదరుడు అవుతారు. హీరో మోటార్స్‌లో ఆయనకు 71.55 శాతం వాటా, భాగ్యోదయకు 6.28 శాతం వాటా, హీరో సైకిల్స్‌కు 2.03శాతం వాటా ఉంది. ఈ సంస్థ ద్విచక్ర వాహనాలు, ఇ-బైక్స్, ఆఫ్- రోడ్ వాహనాలు, ఎలక్ట్రిక్, హైబ్రిడ్ వాహనాలకు ఇంజిన్లు, ట్రాన్స్‌మిషన్ కాంపోనెంట్స్‌ను విక్రయిస్తుంది. బీఎండబ్ల్యూ ఏజీ, డుకాటీ మోటార్ వంటి అంతర్జాతీయ సంస్థలూ ఈ కంపెనీకి క్లయింట్లుగా ఉన్నారు. 2024 మార్చి ముగిసేసరికి ఈ కంపెనీ రూ.17 కోట్ల నికర లాభాన్ని నమోదుచేసింది. అంతకుముందు ఏడాది నమోదైన రూ.40.5 కోట్లతో పోలిస్తే 58 శాతం తగ్గడం గమనార్హం.

# అంగరంగ వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు..

- అక్టోబరు 4 నుండి 12వ తేదీ వరకు సాలకట్ల బ్రహ్మోత్సవాలు...
- భక్తుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు : టీటీడీ ఈవో జె. శ్యామలరావు..



(మదనపల్లి) రాయల్ జర్నలిజం: తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని, పురటాసి మాసం కూడా వస్తున్నందువల్ల భక్తుల రద్దీ అత్యధికంగా ఉంటుందని టీటీడీ ఈవో శ్రీ జె. శ్యామలరావు చెప్పారు . అన్నివిభాగాల అధికారులు, జిల్లాయంత్రాంగంతో సమన్వయం చేసుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవోలు గౌతమి, వీరబ్రహ్మంలతో కలిసి టీటీడీలోని అన్ని విభాగాల అధికారులతో శనివారం తిరుమలలోని అన్నమయ్య భవనంలో ఈవో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఈవో మీడియాతో మాట్లాడుతూ, అక్టోబరు 4 నుండి 12వ తేదీ వరకు సాలకట్ల బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో ముఖ్యమైన రోజుల్లో అక్టోబరు 4న ధ్వజారోహణం ఉంటుందని, అదే రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీ వేంకటేశ్వర స్వామికి పట్టువస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు.

**బ్రహ్మోత్సవాల ముఖ్యాంశాలు**

ఉదయం 8 నుండి 10 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహనసేవలు జరుగుతాయి. గరుడవాహనసేవ సాయంత్రం 6:30 గంటలకు ప్రారంభమవుతుంది.భక్తుల రద్దీ దృష్ట్యా తిరుమల శ్రీవారి ఆలయంలో పలు ఆర్జిత సేవలు, ప్రత్యేక దర్శనాలు రద్దు చేయడం జరిగింది.సుమారు ఏడు లక్షల లడ్డూల బఫర్ స్టాక్‌ను ఉంచుకోవడం జరుగుతుంది.టిటిడి నిఘా, భద్రతా సిబ్బంది, మరియు జిల్లా పోలీసులతో పటిష్ట భద్రత ఏర్పాట్లు. గరుడసేవకు ప్రత్యేకంగా అదనపు భద్రత.నిత్యం కామన్ కమాండ్ సెంటర్ ద్వారా భద్రత పర్యవేక్షణ.వార్షిక బ్రహ్మోత్సవాల దృష్ట్యా తిరుమల, తిరుపతిలలో పలు ఇంజినీరింగ్ పనులు చేస్తున్నాం.భక్తులను ఆకట్టుకునేలా విద్యుత్ దీపాలంకరణలు.వాహనసేవలు వీక్షించేందుకు మాడ వీధుల్లో గ్యాలరీలు, పెద్ద డిజిటల్ స్క్రీన్లు ఏర్పాటు.అక్టోబర్ 4 నుండి 12వ తేదీ వరకు కాటేజి దాతలకు గదుల కేటాయింపు ఉండదు.తిరుమలలో గదుల లభ్యత తక్కువగా ఉన్నందున, తిరుమలలో గదులు లభించని భక్తులు తిరుపతిలో బస చేయాలని కోరుతున్నాం.కల్యాణకట్ట, ఇతర మినీ కల్యాణకట్టలలో క్షురకులు నిరంతరాయంగా భక్తులకు సేవలందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం.పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి, అదనపు సిబ్బంది ఏర్పాటు.మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనం, కంపార్ట్‌మెంట్లు, క్యూలైన్లలో అన్నప్రసాదం, పాలు, అల్పాహారం వితరణ.తిరుమలలోని అశ్విని ఆసుపత్రి, వైకుంఠం క్యూకాంప్లెక్సుల్లోని వైద్య కేంద్రాలు, డిస్పెన్సరీలతోపాటు పలు ప్రథమ చికిత్స కేంద్రాలు, మొబైల్‌క్లినిక్, అంబులెన్సులు ఏర్పాటు.4,000 మంది శ్రీవారి సేవకులు, తిరుమలలోని అన్ని విభాగాల్లో భక్తులకు సేవలందిస్తారు.శ్రీవేంకటేశ్వర భక్తి ఛానల్ ద్వారా వాహనసేవల ప్రత్యక్ష ప్రసారం. ఫొటో ఎగ్జిబిషన్, ఫలపుష్ప ప్రదర్శనశాల,ఆయుర్వేద,శిల్ప ప్రదర్శనశాలలు ఏర్పాటు.టిటిడి హిందూ ధర్మ ప్రచార పరిషత్, ఇతర ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో వివిధ రాష్ట్రాల నుండి కళాబృందాలతో వాహనసేవల్లో ప్రదర్శనలు.అక్టోబరు 8న గరుడసేవ సందర్భంగా ఘాట్ రోడ్లలో ద్విచక్రవాహనాల రాకపోకల రద్దు.అలిపిరి పాత చెక్‌పోస్టు, శ్రీవారిమెట్టు వద్ద ద్విచక్రవాహనాల పార్కింగ్ ఏర్పాటు.జిల్లా, పోలీస్ యంత్రాంగంతో సమన్వయం చేసుకుని భక్తులకు చక్కటి సేవలందించేందుకు టిటిడిలోని అన్ని విభాగాలు సిద్ధమవుతున్నాయని వివరించారు. అంతకుముందు ఈవో ఇంజినీరింగ్ పనులు, అన్నప్రసాదం, దర్శనం, వసతి, పోలీసు, కళ్యాణకట్ట, రవాణా, హెచ్‌డిపిపి, ఉద్యానవనం, వైద్యం, ఆరోగ్యం, శ్రీవారి సేవకుల సమన్వయంతో టీటీడీ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ విభాగం భద్రతా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.సివి అండ్ ఎస్వో శ్రీధర్, ఎఫ్ఎసిఎవో శ్రీ బాలాజి, సిఈ నాగేశ్వరరావు,ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, వివిధ శాఖాధిపతులు, పాల్గొన్నారు.

# వైసీపీకి సెప్టెంబర్ గండం.. జగన్ ఫ్లైట్ ఎక్కిన మరుక్షణం కీలక పరిణామాలు!

అమరావతి : బొత్స విషయంలో వైసిపి వేరే ఆలోచనతో ఉందా? ఆయనకు అనవసరంగా ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టామని బాధ పడుతోందా? శాసనమండలి విపక్ష నేతగా ఏదైనా చేస్తారన్న భయం వెంటాడుతోందా?అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. వైసీపీ లో అంతర్గతంగా ఇదే చర్చ నడుస్తోంది. వాస్తవానికి వైసీపీ ఆవిర్భా వం నుంచి బొత్స లేరు. 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీలోనే ఆయన కొనసాగారు. కాంగ్రెస్ కు పూర్వ వైభవం వస్తుందని ఆశిం చారు. అదే జరిగితే రాష్ట్రంలో తాను కీలకంగా మారుతానని భావిం చారు. అయితే కాంగ్రెస్ పుంజుకోకపోవడంతో వెనుకబడి పోతానని భావించి వైసిపిలో చేరారు. 2019 ఎన్నికల్లో పోటీ చేసి గెలిచారు. ఉత్తరాంధ్రలో పార్టీ విజయానికి దోహదపడ్డారు. జగన్ క్యాబినెట్లో చోటు దక్కినా..రాష్ట్రంలో కీలక పదవి దక్కించుకోలేకపో యాను అన్న లోటు ఆయనను వెంటాడుతుంది. కాంగ్రెస్ పార్టీ లైవ్ లో ఉంటే తాను అనుకున్నది సాధించే వాడినని బొత్స భావిస్తున్నారు. అయితే ఇప్పుడు జగన్ ను నమ్ముకుని దారుణ పరాజ యాన్ని మూటగట్టుకున్నారు. అయితే అనుకోని వరంగా విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. శాసనమండలిలో వైసిపి పక్ష నేతగా కూడా ఎంపికయ్యారు. చేజేతులా జగన్ బొత్సకు వరం అందించారు. ఇక ఆయన దూసుకుపోతారన్న ప్రచారం బలంగా సాగుతోంది.

**బొత్సకు అరుదైన గౌరవం**

ప్రస్తుతం జగన్ ప్రతిపక్ష నేత కాదు. ఆయనకు ఆ హోదా దక్కలేదు. బొత్స కు మాత్రం క్యాబినెట్ హోదా దక్కనుంది. జగన్ కంటే గౌరవం లభించనుంది. వైసీపీ నేతల్లో అనుమానానికి అదే కారణం. బొత్స రాజకీయం గురించి అందరికీ తెలుసు. గురువు పెనుమత్స సాంబశివ రాజుని లెక్క చేయలేదు.అటువంటిది జగన్ ఒక లెక్క అని నేతలు అనుమానిస్తున్నారు. బొత్స శాసనమండలిలో ప్రతిపక్ష నేత. ప్రభుత్వం వద్ద పలుకుబడి ఉంటుంది. అందుకే ఏదైనా చేయాలనుకుంటే చేస్తారని కంగారు పడుతున్నారు. బొత్స వద్ద చాలా రకాల ప్లాన్లు ఉన్నాయని.. త్వరలో వాటిని అమలు చేస్తారని వైసీపీ నేతలు అంతర్గత సమావేశంలో చెప్పుకుంటున్నారు.

**లండన్ వెళ్ళనున్న జగన్**

వచ్చే నెలలో జగన్ విదేశాలకు వెళ్ళనున్నారు. లండన్ లో పిల్లలు ఇద్దరు చదువుకుంటున్నారు. వారి చదువు కూడా పూర్తయింది. అయినా సరే వారు అక్కడ చదువుకుంటున్నారని.. వారిని చూసేందుకు వెళుతున్నానని చెప్పి సిబిఐ కోర్టుకు దరఖాస్తు చేసుకున్నారు. సిబిఐ అడ్డుకోవాలని చూస్తున్నా..గత అనుభవాల దృష్ట్యా జగన్ కు తప్పకుండా అనుమతి లభించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

**ప్రశాంతంగా ఉండగలరా**

అయితే జగన్ విదేశాలకు వెళ్లినా.. ప్రశాంతత మాత్రం దొరికే పరిస్థితి లేదు. ఒకవైపు బొత్స రూపంలో బలమైన ప్రత్యామ్నాయం కనిపిస్తోంది. ఇంకోవైపు రాజ్యసభ సభ్యులు యూటర్న్ తీసుకుంటారా? అన్న అనుమానాలు సైతం ఉన్నాయి. జగన్ ఫ్లైట్ ఎక్కిన మరుక్షణం వైసీపీలో రాజకీయాలు మారిపోతాయని.. సొంత పార్టీ నేతలు అనుమానించే దాకా పరిస్థితి వచ్చింది. సో సెప్టెంబర్ లో వైసీపీలో కీలక పరిణామాలు ఉండబోతున్నాయన్నమాట.

# వైసీపీలో మార్పులు.. చేర్పులు..! పార్టీ ప్రక్షాళన దిశగా జగన్ అడుగులు



అమరావతి : మొన్నటి అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో వైసీపీకి ఊహించని షాక్ తగిలిన సంగతి తెలిసిందే. వై నాట్ 175 అంటూ నినాదం ముందుకెళ్లిన ఆ పార్టీకి కేవలం 11 స్థానాలు మాత్రమే దక్కాయి.కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కని పరిస్థితికి వచ్చేసింది.ఫలితాల తర్వాత జిల్లాలకు చెందిన ముఖ్య నేతలతో ఆ పార్టీ అధినేత జగన్ సమీక్షలు కూడా చేశారు. ఈ ఐదేళ్ల పోరాడాల్సిన అవసరం ఉందని%ా% మళ్లీ అధికారంలోకి మనమే వస్తామంటూ పార్టీ శ్రేణులకు జగన్ దిశానిర్దేశం కూడా చేశారు. వైసీపీకి ప్రతిపక్షం కొత్త కాదంటూ ధైర్యం చెప్పే ప్రయత్నం చేశారు. అయితే ప్రస్తుతం పార్టీ బలోపేతంపై జగన్ దృష్టిసారించినట్లు తెలుస్తోంది.పార్టీని బలోపేతం చేసే దిశగా పలు మార్పులు చేర్పులు చేస్తున్నారు. ముందుగా అనుబంధ విభాగాలపై దృష్టిపెట్టారు. ఇప్పటివరకు ఉన్న అధ్యక్షులను మారుస్తూ%ా% కొత్త వారిని నియమిస్తున్నారు. తాజాగా 15 విభాగాలకు కొత్త అధ్యక్షలను నియమించారు. ఈ మేరకు శుక్రవారం ఆ పార్టీ అధినేత జగన్ ఆదేశాలను జారీ చేశారు.వైయస్ఆర్ సీపీ, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలిగా ఎమ్మెల్సీ వరుదు కళ్యాణిని నియమించారు. రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు, రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షుడిగా ఎంవీఎస్ నాగిరెడ్డికి అవకాశం కల్పించారు. రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షుడిగా మనోహర్‌రెడ్డిని నియమిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి.

**15 విభాగాలకు కొత్త అధ్యక్షులు :**

-వైయస్ఆర్ సీపీ, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలిగా ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి
-రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షుడిగా ఎంవీఎస్ నాగిరెడ్డి
-రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు
-రాష్ట్ర మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా ఖాదర్‌బాషా
-రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడిగా వెన్నపూస రవీంద్రారెడ్డి
-రాష్ట్ర మున్సిపల్ విభాగం అధ్యక్షుడిగా రేపాల శ్రీనివాస్
-రాష్ట్ర వాలంటీర్ విభాగం అధ్యక్షుడిగా నాగార్జునయాదవ్
-రాష్ట్ర వైయస్ఆర్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడిగా గౌతంరెడ్డి
-రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షుడిగా మనోహర్‌రెడ్డి
-రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షురాలిగా వంగపండు ఉష
-రాష్ట్ర ఐటీ విభాగం అధ్యక్షుడిగా పోచం రెడ్డి సునీల్
-రాష్ట్ర వికలాంగుల విభాగం అధ్యక్షుడిగా బండెల కిరణ్‌రాజు
-రాష్ట్ర గ్రీవెన్స్ విభాగం అధ్యక్షుడిగా నారాయణమూర్తి
-రాష్ట్ర వైయస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షులుగా ఇద్దరు ఎమ్మెల్సీలు.. రామచంద్రారెడ్డి (ప్రైవేట్ స్కూళ్లు)ని చంద్రశేఖర్‌రెడ్డి (గవర్నమెంట్ స్కూళ్లు)
-రాష్ట్ర అంగన్‌వాడీ విభాగం అధ్యక్షురాలిగా చిన్నమ్మను నియమించారు.

**టెక్కలి బాధ్యతల నుంచి దువ్వాడ ఔట్:**

టెక్కలి వైసీపీలో చోటు చేసుకుంటున్న పరిణామాలపై కూడా అధినాయకత్వం దృష్టి పెట్టింది. టెక్కలి వైఎస్సార్సీపీ ఇంఛార్జ్ పదవి నుంచి దువ్వాడ శ్రీనివాస్‌ను తొలగిస్తూ.. ఆ పార్టీ చీఫ్ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. దువ్వాడ స్థానంలో పేరాడ తిలక్‌ను నియమించారు.గత కొద్ది రోజులుగా దువ్వాడ భార్య వాణి.. దివ్వెల మాధురి మధ్య వివాదం నడుస్తోంది. కుటుంబ వివాదంతో దువ్వాడ ఫ్యామిలీ రోడ్డెక్కింది. ఈ గొడవల కారణంగా పార్టీకి చెడ్డపేరు వస్తుందనే కారణంతో దువ్వాడపై వేటు వేసినట్టు తెలుస్తోంది. అటు ప్రత్యర్థి పార్టీలు కూడా వైసీపీపై విమర్శలు చేశాయి. ఈ క్రమంలోనే%ా% దువ్వాడను పార్టీ బాధ్యతల నుంచి తప్పిస్తూ పేరాడ తిలక్ ను అప్పగించారు.మరోవైపు పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్ష పదవికి, పార్టీకి ఇటీవలే ఆళ్ల నాని రాజీనామా చేశారు. దీంతో ఏలూరు జిల్లా అధ్యక్ష పదవిని కైకలూరు మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావుకు అప్పగించారు. ఇక పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులుగా మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి(రాయచోటి), మాజీ ఎమ్మెల్సీ వేంపల్లి సతీష్‌రెడ్డి(పులివెందుల), మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి(చంద్రగిరి)ని నియమించారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ఇన్‌కమ్ ట్యాక్స్ పేరుతో నోటీసులు వచ్చాయా.? తొందరపడ్డారో అంతే సంగతులు




అమరావతి : కాదేది మోసానికి అనర్హం అన్నట్లు పరిస్థితులు మారిపోయాయి. ప్రజల అత్యాశను లేదా భయాన్ని ఆసరగా చేసుకొని వెూసాలకు పాల్పడుతునన్నారు. నిండా ముంచేస్తున్నారు. మనకు తెలియకుండా మోసాలు జరిగేవి కొన్ని అయితే, భయపెట్టి మరీ డబ్బులు వసూలు చేస్తున్నారు. తాజాగా ఇన్‌కమ్ ట్యాక్స్ పేరుతో ఇలాంటి మోసాలే జరుగుతున్నాయి. ఇంతకీ ఈ మోసం ఎలా జరుగుతోంది.? వీటి బారిన పడకుండా ఉండాలంటే ఏం చేయాలి.? లాంటి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం. ఇటీవల కొందరు ఇన్‌కమ్ ట్యాక్స్ అధికారుల పేరుతో ఫోన్ కాల్స్ చేస్తున్నారు. ఇన్‌కమ్ ట్యాక్స్ నుంచి నోటీసులు వచ్చాయని. ట్యాక్స్ చెల్లించని నేపథ్యంలో జరిమాన చెల్లించాలని ఇంటికి నోటీసులు పంపిస్తున్నారు. ఇక్కడే అసలు కథ ప్రారంభమవుతుంది. అంత పెనాల్టి చెల్లించకపోతే ఎంతో కొంత చెల్లించమని, తాము మేనేజ్ చేస్తామని నమ్మిస్తున్నారు. దీంతో కొందరు భయపడి వెనకాముందు ఆలోచించుండా డబ్బులు చెల్లిస్తున్నారు. తీరా తాము మోసపోయాని తెలిసి తలలు పట్టుకుంటున్నారు.

**ఎలా బయట పడాలి.?**

ఈ మోసాల నుంచి బయటపడాలంటే ముందుగా మనకు వచ్చిన నోటీసులు అసలివేనా.? ఫేక్ డ్యాకుమెంట్సా అన్న విషయాన్ని తెలుసుకోవాలి. ఇందుకోసం ఓ వెబ్ సైట్ అందుబాటులో ఉంది. ఇన్‌కమ్‌ట్యాక్స్ వెబ్‌సైట్‌లో మీకు వచ్చిన డాక్యుమెంట్ సరైందా కాదా.? అన్న విషయాన్ని ఎలా తెలుసుకోవాలో ఇప్పుడు చూద్దాం..

ముందుగా ఇన్‌కమ్‌ట్యాక్స్.జీఓవీ.ఇన్ వెబ్‌సైట్‌లోకి వెళ్లాలి.


అనంతరం 'అథెంటికేట్ నోటీస్/ఆర్డర్ ఇష్యూడ్ బై ఐటీడీ అనే ఆప్షన్‌పై క్లిక్ చేయాలి.

అనంతరం వచ్చే సెకండ్ ఆప్షన్.. 'డాక్యుమెంట్ ఐడెంటిఫికేషన్ నెంబర్ అండ్ మొబైల్ నెంబర్' అనే ఆప్షన్‌ను సెలక్ట్ చేసుకోవాలి.

తర్వాత మీకు వచ్చిన నోటీసులో ఉన్న ఐడెంటిఫికేషన్ నెంబర్‌తో పాటు మీ ఫోన్ నెంబర్‌ను ఎంటర్ చేయాలి.

వెంటనే మీ ఫోన్‌కి వచ్చే ఓటీపీని ఎంటర్ చేయాలి. ఒకవేళ అందులో సేమ్ మీకు వచ్చిన డాక్యుమెంట్ కనిపిస్తే మీకు నోటీసులు వచ్చింది నిజమే. ఒకవేళ నో రికార్డ్ ఫౌండ్ అని వస్తే మీకు వచ్చింది ఫేక్ డాక్యుమెంట్ అని అర్థం.

# అమరావతి పై చాలా నమ్మకంగావున్న వరల్డ్ బ్యాంక్



అమరావతి : ఏపీ రాజధాని అమరావతికి రూ.15 వేల కోట్ల సాయం చేసేందుకు ముందుకు వచ్చిన ప్రపంచ బ్యాంకు.. అమరావతికి సంబంధించి సంచలన వ్యాఖ్యలు చేసింది. అమరావతి అభివృద్ధి ఒక అద్భుత అవకాశమ ని తెలిపింది. రాబోయే 100 సంవత్సరాలను దృష్టిలో పెట్టుకుంటే.. ఈ నగరం అత్యద్భుతంగా ఉంటుం దని.. ఒక్క ఏపీకే కాకుండా.. భారత దేశానికి కూడా ఈ నగరం ఎంతో తలమానికమని ప్రపంచ బ్యాంకు పేర్కొంది. ఇలాంటి నగరానికి సాయం చేసే అవకాశం లభించినందుకు హ్యాపీగా ఉందని తెలిపింది. "రాజధాని నిర్మాణానికి ఆర్థిక సహాయం మాత్రమే కాదు, సాంకేతిక మద్దతు ను కూడా అందిస్తాం. ఎలాంటి వాతావరణానికైనా తట్టుకుని, ఆర్థికంగా సుస్థిరం కాగలిగిన ఒక గ్రీన్ ఫీల్డ్ నగరాన్ని అభివృద్ధి చేయడం దేశంలో ఆర్థిక ప్రగతి పుంజుకునేందుకు కారణమవుతుంది. ఇది మాకు కూడా గర్వకారణం" అని ప్రపంచ బ్యాంకు దక్షిణాసియా ప్రాంత అధికారి ఒకరు వ్యాఖ్యానించారు. కేంద్ర బడ్జెట్ లో అమరావతికి రూ.15 వేల కోట్లు ఇప్పిస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ప్రపంచ బ్యాంకు, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు కలిసి రూ.15 వేల కోట్లను రుణ రూపం లో అందిస్తున్నాయి. ఈ క్రమంలో గత వారంలో ఇరు బ్యాంకులకు చెందిన ప్రతినిధులు అమరావతిలో పర్యటించారు. ఇక్కడ ఏర్పాటు చేస్తున్న నవనగరాలతో పాటు.. రాజధానిపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా అమలు అవుతున్న ఇతర నగరాల ప్రాజెక్టుల అనుభవాన్ని, నైపుణ్యాన్ని అమరావతి నిర్మాణంలో ప్రపంచ బ్యాంకు, ఆసియన్ డెవలప్ మెంట్ బ్యాంకు ఉపయోగించుకోనున్నాయి. అమరావతి రాజధాని నిర్మాణం వల్ల లభించే పాఠాలు దేశమంతటా ఇతర మునిసిపల్ అభివృద్ధి పథకాల రూపకల్పన చేసేందుకు మాత్రమే కాక ప్రస్తుత ప్రాజెక్టుల మెరుగుదలకు తోడ్పడతాయన్నది ప్రపంచ బ్యాంకు ఉద్దేశం. ప్రస్తుతం జరిపింది.. ప్రాథమిక అంచనానేనని%ా% మరికొన్ని సార్లు పర్యటించి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంతో చర్చించి సమగ్రమైన ఒక నిర్ణయానికి రానున్నట్టు ప్రపంచ బ్యాంకు తెలిపింది. ఇతర భాగస్వాములు, స్థానిక ప్రజలతో కూడా తాము చర్చిస్తామని ప్రపంచ బ్యాంకు వెల్లడించింది. ఏదేమైనా.. ప్రపంచ స్థాయి నగరాల్లో అమరావతి గొప్పగా నిలిచిపోతుందన్నది ప్రపంచ బ్యాంకు కామెంట్.

# రాధ హత్యపై స్పందించిన మావోయిస్టులు.. లేఖ విడుదల



హైదరాబాద్ : మహిళా మావోయిస్టు నీల్సో రాధ హత్యపై మావోయిస్టులు స్పందించారు. ఇందుకు సంబంధించి లేఖను విడుదల చేశారు. ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి గణేష్ పేరిట విడుదల చేసిన లేఖలో సంచలన విషయాలు వెల్లడించారు. మూడు రోజుల క్రితం మహిళా మావోయిస్టు నీల్సో రాధను పోలీసుల కోవర్టుగా మారిందని.. మావోయిస్టులు హత్య చేసిన విషయం తెలిసిందే. శత్రువుకు కోవర్టుగా మారి విప్లవ ద్రోహానికి పాల్పడిన బంటి రాధ మరణంపై పోలీసుల దుష్ప్రచారాన్ని ఖండిస్తున్నట్లు లేఖలో ప్రస్తావించారు. రాధ మరణానికి పోలీసులే భాద్యత వహించాలని నిలదీయండని లేఖలో పేర్కొన్నారు. విప్లవ ద్రోహిగా మారిన నాకు మరణ శిక్ష విధించడం సరైందని రాధ మనస్ఫూర్తిగా ఒప్పుకుని నాలా మరొకరు ద్రోహిగా మారకూడదని విజ్ఞప్తి చేసిందని లేఖలో ప్రస్తావించారు. వాస్తవాలపై పోలీసులు స్పందించకుండా కులం, జండరను అడ్డం పెట్టుకుని కొన్ని సంఘాల పేరుతో నీచ ప్రచారం చేస్తుందని, నిత్యం దళిత, ఆదివాసీ మహిళలపై అత్యాచారాలకు పాల్పడే ఈ పోలిసులకు రాధ మరణంపై మాట్లాడే నైతిక అర్హత లేదంటూ ఆరోపణలు సంధించారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు వాస్తవాలను గ్రహించి రాధ మృతికి కారణమైన పోలీసులను నిలదీయండని అని.. పోలీసుల మోసకారి మాటలను నమ్మొద్దని మావోయిస్టులు లేఖలో పేర్కొన్నారు.

**ఇది వారి క్రూరత్వానికి నిదర్శనం..**

ఇదిలా ఉంటే రాధను చంపి మృతదేహాన్ని రోడ్డుపై పడేసిన మావోయిస్టు నేతలు మాయ మాటలతో ప్రకటనలు విడుదల చేయడం వారి క్రూరత్వానికి నిదర్శనమని భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ తెలిపారు. ఉన్న చదువులు చదువుకున్న రాధను బలవతంగా పార్టీలో చేర్చుకొని, తనకు జీవితాన్నే లేకుండా చేసిన మావోలకు మానవత్వమే లేదని ఈ ఘటనతో అర్థమవుతోందని అన్నారు. తమ తప్పును కప్పిపుచ్చుకోవడానికి పోలీసులే బాధ్యత వహించాలని చెబుతున్నారని దుయ్యబడుతున్నారు. దళిత మహిళ రాధపై పోలీస్ ఇన్‌ఫార్మర్ అని ముద్రవేయడం ఆ పార్టీ నేతల నీచమైన ఆలోచనలకు నిదర్శనమని విమర్శించారు.

# ఎన్నేళ్ల తర్వాత ఉద్యోగికి కంపెనీ నుంచి గ్రాట్యుటీ వస్తుంది..? తక్కువ కాలం పని చేస్తే రాదా..?




అమరావతి : చాలామందికి గ్రాట్యూటీ కి సంబంధించి సందేహాలు ఉన్నాయి. ఎప్పుడు గ్రాడ్యుటి వస్తుంది అనే దాని గురించి అనుమానాలు ఉన్నాయి. సంస్థలో ఐదేళ్ల కంటే తక్కువ పని చేసినా కూడా గ్రాడ్యుటి తీసుకోవచ్చా అనే దాని గురించి ఇప్పుడు తెలుసుకుందాం. ఒకే సంస్థలో లేదా కంపెనీలో ఐదేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం పని చేసి ఆ తర్వాత జాబ్ మానేసి వెళ్తున్న వారికి సదరు కంపెనీ ఇచ్చే మొత్తాన్ని గ్రాట్యూటీ అని అంటారు. దీనికి కచ్చితంగా ఐదేళ్లు వరుసగా పని చెయ్యాలా లేకపోతే తక్కువ కాలం పని చేసినా వాళ్ళు కూడా గ్రాట్యూటీని పొందవచ్చా అనేది కూడా తెలుసుకుందాం. 1972 గ్రాట్యూటీ ప్రకారం.. నిరంతరాయంగా ఒకే సంస్థలో ఐదేళ్ల కంటే తక్కువ పని చేసినా కూడా ఆ ఉద్యోగి గ్రాట్యుటీ పొందవచ్చు. నాలుగేళ్ల ఎనిమిది నెలలు లేదా అంతకంటే తక్కువ కాలం పని చేసిన ఉద్యోగులు కూడా అర్హులు. గ్రాట్యూటీ యాక్ట్ 1972 ప్రకారం చూసినట్లయితే ఉద్యోగి స్వచ్ఛంద నిష్క్రమణకు మాత్రమే గ్రాడ్యుటి పరిమితం కాదని తెలుసుకోవచ్చు. ఉద్యోగి చనిపోయిన సందర్భంలో కూడా సదరు యజమాన్యం గ్రాట్యూటీ చెల్లించాల్సి ఉంటుంది. ప్రమాదాలు, అస్వస్థ కారణంగా పని చేయలేని పరిస్థితి ఉంటే కూడా గ్రాట్యుటీని చేసుకోవచ్చు. రిటైర్మెంట్ సమయంలో కూడా ఉద్యోగులు తాము పని చేస్తున్న సంస్థ నుంచి గ్రాడ్యుటిని పొందవచ్చు. ఐదేళ్ల కాలం పని చేయాలన్న నిబంధన ఉండదు. ఇలా కొన్ని సందర్భాల్లో ఐదేళ్లు పూర్తి అవ్వాలని నిబంధన వర్తించదు.

# వైసీపీకి రోజా గుడ్‌బై.. ఆ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా పోటీ.. !




అమరావతి : తెలుగు అమ్మాయి అయినా ఆర్కే రోజా.. తెలుగుతోపాటు, తమిళంలో కూడా సినిమాలలో బాగా పాపులర్ అయ్యారు. రోజాకు తెలుగు ప్రజలు మంచి స్టార్ డం ఇమేజ్ కట్టబెట్టారు. అయితే ఆమె తమిళ దర్శకుడు ఆయిన ఆర్కే సెల్వమణిని ప్రేమ వివాహం చేసుకొని చెన్నైలో సెటిల్ అయ్యారు. 2004 ఎన్నికలకు ముందు తెలుగు రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన రోజా.. తెలుగుదేశం పార్టీ నుంచి నగరి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం 2009 ఎన్నికలలోను ఆమె తెలుగుదేశం నుంచి చంద్రగిరిలో మాజీ మంత్రి గల్లా అరుణ్ కుమార్ పై పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో.. ఆమె వైయస్‌ఆర్ చెంతకి వెళ్లారు. ఆయన మరణానంతరం.. ఆయన తనయుడు జగన్ రెడ్డి స్థాపించిన వైసీపీలోకి వెళ్లిన రోజా 2014, 2019 ఎన్నికలలో వరుసగా నగరి నియోజకవర్గంలో నుంచి రెండుసార్లు వైసీపీ తరఫున ఎమ్మెల్యేగా గెలిచారు. ఈ రెండు ఎన్నికలలోను ఆమె స్వల్ప మెజార్టీతోనే ఎమ్మెల్యేగా గెలిచారు. అనంతరం ఆమె చివరి మూడు సంవత్సరాలు జగన్ ప్రభుత్వంలో మంత్రిగా కూడా పనిచేశారు. ఈ ఏడాది జరిగిన ఎన్నికలలో మాత్రం రోజానగరి నుంచి పోటీచేసి.. టీడీపీ నుంచి పోటీ చేసిన యువనేత గాలి భానుప్రకాష్ నాయుడు చేతిలో దారుణంగా ఓడిపోయారు. అక్కడి వరకు బాగానే ఉంది.. ఎన్నికల్లో ఓటమి తర్వాత రోజా ఆంధ్రప్రదేశ్‌లో ఉండటం లేదు. తన ఫ్యామిలీతో కలిసి ఎక్కువగా చెన్నైలోనే ఉంటున్నారు. ఈ క్రమంలోనే ఆమె గురించి ఓ ఆసక్తికర వార్త బయటకు వచ్చింది. రోజాతమిళ రాజకీయాల్లోకి అడుగుపెట్టనున్నారని ప్రచారం జరుగుతుంది. ఇటీవల తమిళ్ హీరో దళపతివిజయ్తమిళ వెట్రి కళగం అనే రాజకీయ పార్టీని స్థాపించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే రోజా ఆ పార్టీలోకి జంప్ కానున్నారని.. వార్తలు వినిపిస్తున్నాయి. ఎన్నికల్లో వైసిపి ఘోర ఓటమి తర్వాత రోజానగరి నియోజకవర్గంలో పర్యటించేందుకు ఇష్టపడటం లేదు. నగరిలో ఆమె ఇల్లు కట్టుకున్నా అక్కడ ఉండటం లేదు. ఎక్కువగా చెన్నైలోనే ఉంటున్నారు. తెలుగు బుల్లితెర షోలలో కూడా రోజాకు అవకాశాలు ఇచ్చేందుకు చాలామంది ఇష్టపడటం లేదట. ఈ క్రమంలోనే ఆమె తమిళ బుల్లితెరపై షోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నట్టు తెలుస్తోంది. ఇక విజయ్పార్టీ నుంచి వచ్చే ఏడాది తమిళనాడులో జరిగే అసెంబ్లీ ఎన్నికలలో ఆమె పోటీ చేస్తారని ప్రచారం జరుగుతుంది.

# అసోం మైనర్ గ్యాంగ్ రేప్ ప్రధాన నిందితుడు మృతి..క్రైమ్ సీన్ రిపీట్ చేస్తుండగా




న్యూఢిల్లీ : అస్సాంలోని ధింగ్‌లో 14 ఏళ్ల బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన ముగ్గురు నిందితులలో ఒకరు శనివారం తెల్లవారుజామున చెరువులో దూకి మరణించాడు. ఆగస్ట్ 23 రాత్రి, పోలీసులు అరెస్టు చేసిన నిందితులను నేరస్థలానికి తీసుకువెళ్లారు. ఘటనకు సంబంధించిన క్రైమ్ సీన్ రీక్రియేట్ చేస్తున్న సమయంలో నిందితుడు పారిపోయేందుకు ప్రయత్నిస్తూ సమీప చెరువులోకి దూకాడు. దీంతో పోలీసులు సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించారు. పోలీసులు సహాయంతో %ాణ=ఖీ% బృందం ఈ ఉదయం చెరువు నుండి నిందితుడి మృతదేహాన్ని వెలికితీసింది. ఆగస్టు 22వ తేదీ సాయంత్రం ధింగ్ ప్రాంతంలో 14 ఏళ్ల మైనర్ బాలికపై ముగ్గురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ సంఘటన తరువాత, ధింగ్ ప్రాంతంలో భారీ ఎత్తున నిరసనలు మొదలయ్యాయి. అక్కడ స్థానిక ప్రజలు, వివిధ సంస్థలు నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అస్సాం డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ జిపి సింగ్ శుక్రవారం సంఘటనా స్థలాన్ని సందర్శించి బాధితురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సీనియర్ పోలీసు అధికారులతో కూడా మాట్లాడారు. కాగా ఈ ఘటనపై అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ శుక్రవారం మాట్లాడుతూ, "మహిళలపై ఏదైనా అఘాయిత్యం జరిగినప్పుడు, మేము త్వరగా చర్యలు తీసుకోవాలి, అయితే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందో లేదో చూడాలి. ప్రభుత్వం అలసత్వం వహిస్తోందని ప్రజలు భావించి ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు ప్రభుత్వం చాలా కఠినంగా వ్యవహరించాలి. ధింగ్‌లో హిందూ మైనర్‌కు సంబంధించిన ఘటనకు పాల్పడిన వారిని శిక్షిస్తామని ఆయన అన్నారు. రోడ్డున పక్కన స్పృహ కోల్పోయి పడి ఉన్న బాలికను గుర్తించిన స్థానికులు ఆమె ను వెంటనే ఆసుపత్రికి తరలించారు.

# టెస్లాకు వైస్ ప్రెసిడెంట్ శ్రీలా వెంకటరత్నం గుడ్‌బై




న్యూఢిల్లీ : ఎలాన్ మస్క్‌కు చెందిన ప్రముఖ కార్ల తయారీ కంపెనీ టెస్లాకు భారత సంతతికి చెందిన శ్రీలా వెంకటరత్నం గుడ్‌బై చెప్పారు. 2013 నుంచి టెస్లాలో వివిధ హోదాల్లో పనిచేసిన ఆమె.. సుదీర్ఘ విరామం తర్వాత కంపెనీని వీడారు. కుటుంబంతో సమయం గడపడానికి, స్నేహితులతో సరదగా గడపడానికి తన సమయాన్ని కేటాయించడం కోసమే రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు. ఈమేరకు తన రాజీనామాను లింక్డిన్‌లో పోస్ట్ చేశారు. టెస్లాలో శ్రీలా వెంకటరత్నం 2013లో చేరారు. గత 11 ఏళ్లలో వివిధ హోదాల్లో పనిచేశారు. డైరెక్టర్ ఆఫ్ ఫైనాన్స్ ఆపరేషన్ హోదాలో తొలుత విధుల్లో చేరిన ఆమె.. తర్వాత సీనియర్ డైరెక్టర్‌గా హోదా పొందారు. 2019 నుంచి 2024 వరకు కంపెనీ వైస్‌ప్రెసిడెంట్‌గా పని చేస్తున్నారు. సుదీర్ఘ విరామం తర్వాత టెస్లాకు రాజీనామా చేస్తున్నట్లు తాజాగా ప్రకటించారు. తాను కంపెనీలో చేరిన తర్వాతే టెస్లా 700 బిలియన్ డాలర్ల కంపెనీగా అవతరించడం సంతోషం కలిగించే విషయమని పేర్కొన్నారు. కొంతకాలం పాటు విరామం తర్వాతే కొత్త అవకాశాల కోసం అన్వేషిస్తానని పేర్కొన్నారు. తన ఈ ప్రయాణంలో ఎన్నో విజయాలు సాధించినట్లు తన పోస్టులో పేర్కొన్నారు. ఇందులో తన తోటి ఉద్యోగుల సహకారం మరువలేనిదన్నారు. తన పోస్టు కింద కామెంట్ పెట్టిన కంపెనీ మాజీ సీఎఫ్ఓ కామెంట్‌కు ఆమె రిప్లై ఇస్తూ.. 'టెస్లాలో పనిచేయడం కష్టం' అని పేర్కొనడం గమనార్హం. అందుకూ ఆయన కూడా నిజమేనంటూ సమాధానం ఇచ్చారు. 'మంచి పనిచేశావ్! టెస్లాలో పనిచేయడం అంత ఈజీ కాదు' అంటూ ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో ముగ్గురు ఎగ్జిక్యూటివ్‌లు టెస్లాను వీడారు. కొన్ని నెలల వ్యవధిలోనే సీనియర్ ఉద్యోగి అయిన శ్రీలా కూడా గుడ్‌బై చెప్పారు.

# దేశంలో అతిపెద్ద ఐటీ రైడ్ అదే.. భారీగా సొమ్ము పట్టివేత.. ఎంత పట్టుకున్నారో తెలుసా?



న్యూఢిల్లీ : ఇన్‌కమ్ ట్యాక్ డిపార్ట్‌మంట్.. ఈ పేరు వింటేనే అక్రమంగా ఆదాయం పొందేవారి గుండెల్లో రైళ్లు పరిగెత్తుతాయి. చట్టబద్ధమైన ఆదాయాన్ని ఐటీ శాఖ ప్రోత్సహిస్తుంది. కానీ, దేశానికి నష్టం కలిగిస్తూ సంపాదించే సొమ్ముపై మాత్రం ఐటీ కొరడా ఝుళిపిస్తుంది. అంతే కాదు. ప్రభుత్వం నుంచి వేతనాలు పొందే ఉద్యోగులు కూడా తమ సొమ్ములో కొంత దేశం కోసం ట్యాక్సు రూపంలో చెల్లించాల్సి ఉంటుంది. అయితే చాలా మంది పన్ను ఎగవేత కోసం వివిధ మార్గాలు అన్వేషిస్తుంటారు. దేశంలో సరిగ్గా పన్ను కట్టేవారిలో ప్రభుత్వ ఉద్యోగులే ఎక్కువ. ఇక వ్యాపారా, వాణిజ్య రంగాల్లో ఉన్నవారు తమ ఆదాయం తక్కువగా చూపుతూ కోట్ల రూపాయల పన్ను ఎగవేస్తున్నారు. ఇలాంటివారిపై ఐటీ శాఖ దాడి చేస్తుంది. ఇక రాజకీయ నాయకులు కూడా వ్యాపరం ముసుగులో అక్రమంగా కోట్ల రూపాయలు కూడబెట్టుకుంటున్నారు. బినామీల పేరుతో వాటిని బ్యాంకుల్లో డిపాజిట్ చేస్తున్నారు. కొందరు ఇతర దేశాలకు తరలించి అక్కడి బ్యాంకుల్లో డిపాజిట్ చేస్తున్నారు. స్విస్ బ్యాంకుల్లో భారతీయుల డిపాజిట్లు పెరగడమే ఇందుకు నిదర్శనం. ఇలాంటి వారిపైనా ఐటీ శాఖ దాడులు చేస్తుంది. అయితే రాజ్యాంగబద్ధమైన ఈ సంస్థపై ఇటీవల ఆరోపణలు వస్తున్నాయి. కేంద్రం చేతిలో కీలుబొమ్మగా మారిందని, కేంద్రం ఆదేశాలతోనే దాడులు చేస్తోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారంలో ఉన్న వారు ప్రతిపక్ష నేతలపై దాడులు చేస్తున్నట్లు పేర్కొంటున్నారు. ఇదిలా ఉంటే.. ఐటీ శాఖ ఇప్పటి వరకు అనేక దాడులు నిర్వహించింది. కోట్ల రూపాయలు రికవరీ చేసింది. ఇందులో అతిపెద్ద ఐటీ రైడ్ ఒకటి ఉంది. దేశంలోనే అతిపెద్ద ఇన్‌కమ్ ట్యాక్స్ రైడ్ ఎప్పుడు జరిగిందో తెలుసుకుందాం.

**గతేడాది అతిపెద్ద ఐటీ రైడ్..**

ఈ ఆదాయపు పన్ను శాఖ దాడులు గతేడాది జరిగాయి. ఆదాయపు పన్ను దాడుల్లో రూ.352 కోట్లు రికవరీ చేశారు. ఆ మొత్తాన్ని లెక్కించడానికి పది రోజులు పట్టింది. భారతీయ ఆదాయపు పన్ను 165 సంవత్సరాలను పురస్కరించుకుని ఒక ఫంక్షన్ నిర్వహించబడింది. ఈ సందర్భంగా దేశంలోనే అతిపెద్ద ఐటీ రైడ్‌ను నిర్వహించిన ఈ ప్రత్యేక బృందంతో సహా ఇతర బృందాలను కూడా సత్కరించారు. 10 రోజుల పాటు డబ్బును లెక్కించగా మొత్తం 351.8 కోట్ల నగదు బయటపడింది. మొత్తం మూడు డజన్ల కౌంటింగ్ మిషన్లతో ఆపరేషన్ నిర్వహించారు. ఈ దాడిలో డబ్బును లెక్కించేందుకు వివిధ బ్యాంకు యంత్రాలు, సిబ్బందిని ఉపయోగించారు. ఇప్పటివరకు దేశంలోనే అతిపెద్ద ఐటీ రైడ్ ఇదే.

**ఒడిశా ఎంపీ ఇంట్లో భారీగా నగదు..**

ఇక ఈ అతిపెద్ద ఐటీ రైడ్ ఒడిశాకు చెందిన కాంగ్రెస్ ఎంపీ ధీరజ్ సాహూ ఇంట్లో జరిగింది. ఈ సోదాల్లో భారీగా నగదు పట్టుబడడంతో ధీరజ్ సాహు ప్రభుత్వానికి 150 కోట్ల రూపాయల ఆదాయపు పన్ను చెల్లించారు. ఇప్పటి వరకు ఐటీ శాఖ నిర్వహించిన అతిపెద్ద రైడ్, అతిపెద్ద రికవరీ కూడా ఇదే.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ఎన్ కన్వెన్షన్‌ను హైడ్రా ఎందుకు కూల్చేసింది.. అసలు కథ ఇదీ!




హైదరాబాద్ : హైదరాబాద్‌లో టాలీవుడ్ హీరో నాగార్జునకు సంబంధించిన ఎన్ కన్వెన్షన్ నేలమట్టం అయ్యింది. హైటెక్ సిటీ రోడ్డులో ఉన్న తుమ్మిడి చెరువులో మూడున్నర ఎకరాల స్థలం కబ్జా చేసి.ఎన్ కన్వెన్షన్ నిర్మించారు. దీనిపై వచ్చిన ఫిర్యాదుతో హైడ్రా అధికారులు విచారణ జరిపి చర్యలు చేపట్టారు. తుమ్మిడి చెరువును పూడ్చివేసి ఎన్ కన్వెన్షన్ నిర్మించినట్టుగా గుర్తించారు.

**మూడున్నర ఎకరాలు..:** మొత్తం 10 ఎకరాల్లో ఎన్ కన్వెన్షన్ నిర్మాణం జరిగింది. అందులో మూడున్నర ఎకరాలు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉంది. 1.12 ఎకరాలు ఎఫ్‌టీఎల్‌లో.. 2 ఎకరాలు బఫర్ జోన్‌లో ఉందని అధికారులు చెబుతున్నారు. ఇది కేవలం నాగార్జున ఒక్కరిదే కాదు. ఎన్ కన్వెన్షన్‌లో హీరో అక్కినేని నాగార్జున, నల్లా ప్రీతంరెడ్డి భాగస్వాములుగా ఉన్నారు.

**కోమటిరెడ్డి లేఖతో..:** నాగార్జున ఎన్ కన్వెన్షన్ అక్రమ నిర్మాణం అని.. ఈ నెల 21న సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లేఖ రాశారు. ఆ లేఖలోని అంశాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ హైడ్రాను ఆదేశించారు. దీంతో కోమటిరెడ్డి లేఖపై హైడ్రా కమిషనర్ విచారణ జరిపారు. తుమ్మిడి కుంట చెరువులో ఎఫ్‌టీఎల్‌లో ఎన్ కన్వెన్షన్ నిర్మించినట్లు మంత్రి లేఖలో వివరించారు. శాటిలైట్ ఫోటోలతో సహా ఇతర ఆధారాలను హైడ్రాకు ఇచ్చారు. కోమటిరెడ్డి లేఖపై విచారణ జరిపిన హైడ్రా.. కూల్చివేతకు రంగం సిద్ధం చేసి నేలమట్టం చేసింది.వ్యవస్థాపక పార్టనర్‌గా నాగార్జున..ఎన్ 3 రియాల్టీ ఎంటర్‌ప్రైజెస్ కింద ఎన్ కన్వెన్షన్ నడుస్తోంది. హీరో నాగార్జున ఎన్ కన్వెన్షన్ వ్యవస్థాపక పార్టనర్. దీన్నీ పిల్లర్లు లేకుండా హైసీలింగ్‌లో నిర్మించారు. 2 నుంచి 3 వేల మంది కూర్చునేలా మెయిన్ హాల్ ఉంటుంది. 350 నుంచి 450 మంది కూర్చునేలా డైమండ్ హాల్ నిర్మించారు. 500 నుంచి 750 సీట్ల సామర్థ్యంతో బనయన్ హాల్ నిర్మించారు. 2015 ఆగస్ట్ 20 నుంచి ఎన్ కన్వెన్షన్‌లో కార్యకలాపాలు నడుస్తున్నాయి. సోషల్ ఈవెంట్స్, ప్రీ వెడ్డింగ్, వెడ్డింగ్స్‌కు దీన్ని అద్దెకు ఇస్తున్నారు.


**రేవంత్ రెడ్డికి నాగార్జున ఫోన్..:** ఎన్ కన్వెన్షన్ కూల్చివేత నేపథ్యంలో సోషల్ మీడియా షేక్ అవుతోంది. రేవంత్ రెడ్డి పాత వీడియో సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తోంది. ఈ సమయంలోనే హీరో నాగార్జున.. సీఎం రేవంత్ రెడ్డికి ఫోన్ చేశారనే వార్త సర్క్యులేట్ అవుతోంది. నాగార్జున ఫోన్ చేస్తే.. రేవంత్ రెడ్డి అందుబాటులోకి రాలేదనే ప్రచారం జరుగుతోంది. మొత్తానికి ఎన్ కన్వెన్షన్ కూల్చివేతతో హైడ్రా పేరు మారుమోగుతోంది. ఎక్కడ చూసినా దీని గురించే చర్చ జరుగుతోంది.

# తగ్గేదేలే... ఎక్కడ ఉన్నా నాకు మంత్రి పదవి రావాల్సిందే ?




అమరావతి :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చాలామంది రాజకీయ నాయకులు ఏ పార్టీలోకి వెళ్లిన పదవులు అనుభవిస్తున్నారు. వాళు ఎక్కడ ఉన్న రాజుల బతికేస్తున్నారు. ముఖ్యంగా కొంతమంది లీడర్లు ఏ పార్టీలో చేరినా కూడా... మంత్రి పదవి దక్కించుకోగలుగుతున్నారు. అలాంటి వారిలో బాలినేని శ్రీనివాసరెడ్డి ఒకరు. బాలినేని శ్రీనివాసరెడ్డి వైయస్ కుటుంబానికి అత్యంత సన్నిహితుడు. బంధువు కూడా. 1999లో తన రాజకీయరంగేట్రం చేసిన బాలినేని శ్రీనివాస్ రెడ్డి... ఇప్పటివరకు ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలవడం జరిగింది. అయితే 1999లో ఒంగోలు నియోజక వర్గం నుంచి.. మొదటిసారి కాంగ్రెస్ పార్టీ తరపున బాలినేని శ్రీనివాస్రెడ్డి విజయం సాధించారు. ఆ తర్వాత 2004, 2009 ఎన్నికల్లో కూడా బాలినేని శ్రీనివాసరెడ్డి విజయం సాధించడం జరిగింది. అయితే 2009 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మంత్రిగా కూడా అవకాశం దక్కించుకున్నారు బాలినేని.ఆ సమయంలో చేనేత, జౌళీ శాఖ మంత్రిగా కూడా బాలినేని శ్రీనివాస్రెడ్డి పని చేయడం జరిగింది. ఇక వైయస్ రాజశేఖర్రెడ్డి మరణించిన తర్వాత వైసీపీలో చేరిపోయారు బాలినేని శ్రీనివాస్ రెడ్డి. వైసీపీలో చేరిన తర్వాత.. మరో రెండు సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఇక మొన్నటి వరకు జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు.. అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిగా కూడా బాలినేని పనిచేయడం జరిగింది.ముఖ్యంగా.. ఒంగోలు ఎమ్మెల్యేగా ఏకంగా ఐదు సార్లు విజయం సాధించి చరిత్ర సృష్టించారు బాలినేని శ్రీనివాసరెడ్డి. అయితే 2024 అసెంబ్లీ ఎన్నికల్లో... దామరచర్ల జనార్దన్ రావు చేతిలో బాలినేని శ్రీనివాస్రెడ్డి ఓడిపోయారు. మొన్నటి ఎన్నికల్లో... రిగ్గింగ్ జరిగిందని... ఎన్నికల కమిషన్ కు బాలినేని శ్రీనివాస్రెడ్డి ఫిర్యాదు చేశారు. దీంతో ఈ ఎన్నికలపై రీకౌంటింగ్ చేసేందుకు ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంది.

# కాగ్నిజెంట్ అంతు చూస్తామంటున్న ఇన్ఫోసిస్.. మ్యాటర్ సీరియస్..




న్యూఢిల్లీ : భారత ఐటీ కంపెనీల మధ్య పోటీ ఎప్పటి నుంచో ఉన్న సంగతి తెలిసిందే. ఇన్నాళ్లుగా వ్యాపారపరంగా ఉన్న పోటీ కాస్త వ్యక్తిగత స్థాయిలకు చేరుకున్న కనిపిస్తోంది.ఈ క్రమంలో వ్యవహారం అంతర్జాతీయ న్యాయస్థానాలకు చేరుకోవటం గమనార్హం.వివరాల్లోకి వెళితే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మేజర్ ఇన్ఫోసిస్ ఆగస్టు 23న ప్రత్యర్థి కాగ్నిజెంట్ అనుబంధ సంస్థ కాగ్నిజెంట్ ట్రైజెట్టో టెక్సాస్ ఫెడరల్ కోర్టులో తన ఆరోగ్య సంరక్షణ బీమా సాఫ్ట్‌వేర్‌కు సంబంధించిన వాణిజ్య రహస్యాలను దొంగిలించిందని ఆరోపిస్తూ చేసిన ఆరోపణలన్నింటినీ ఖండించింది. ఈ క్రమంలో దావాలో పేర్కొన్న అన్ని ఆరోపణలను తాము తిరస్కరిస్తున్నామంటూ బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న ఇన్ఫోసిస్ ప్రకటించింది. కాగ్నిజెంట్ సాఫ్ట్‌వేర్‌లో ట్రైజెట్టోస్ ఫేసెస్, క్యూఎన్ఎక్స్‌టి ఉన్నాయి. అడ్మినిస్ట్రేటివ్ టాస్క్‌లను ఆటోమేట్ చేయడానికి హెల్త్‌కేర్ ఇన్సూరెన్స్ కంపెనీలు ఉపయోగించాయి. అయితే ఇన్ఫోసిస్ ట్రైజెట్టో సాఫ్ట్‌వేర్‌ను దుర్వినియోగం చేసి "ఫేసెస్‌ల కోసం టెస్ట్ కేస్‌లను" రూపొందించిందని కాగ్నిజెంట్ తన ఫిర్యాదులో పేర్కొంది. ఇది ట్రైజెట్టో డేటాను ఇన్ఫోసిస్ ఉత్పత్తికి సరిగ్గా రీప్యాక్ చేసింది. సలీల్ పరేఖ్ కంపెనీ ఇన్ఫోసిస్ క్యూఎన్ఎక్స్‌టి నుంచి గోప్యమైన ట్రైజెట్టో సమాచారం, వాణిజ్య రహస్యాలను సేకరించేందుకు సాఫ్ట్‌వేర్‌ను రూపొందించడం ద్వారా చట్టాన్ని ఉల్లంఘించిందని కాగ్నిజెంట్ తెలిపింది. ఈ క్రమంలో కాగ్నిజెంట్ నష్ట పరిహారంతో పాటు, తన వ్యాపార రహస్యాలను ఇన్ఫోసిస్ దుర్వినియోగం చేయడాన్ని నిలిపివేయాలని కోర్టును కోరింది.వాస్తవానికి గత ఏడాది చివర్లో భారతీయ టెక్ దిగ్గజం ఇన్ఫోసిస్ తమ కంపెనీలో ముఖ్య అధికారిక పాత్రల్లో ఉన్న ఉద్యోగులను చేర్చుకోవటంపై యూఎస్ టెక్ మేజర్ కాగ్నిజెంట్ కు నిరసనను తెలియజేసేందుకు లేఖ పంపిన తర్వాత రెండు సంస్థల మధ్య పోటీ తారా స్థాయిలకు చేరుకుంది. జనవరి 2023లో కాగ్నిజెంట్ సీఈవోగా రవి కుమార్ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి దాదాపు 20 మంది ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్‌లను, నలుగురు సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌లను నియమించుకున్నారు. వీరిలో చాలా మంది విప్రో, ఇన్ఫోసిస్‌లకు చెందినవారు కావటం గమనార్హం. అలాగే రవి ఇన్ఫోసిస్ కంపెనీలో దాదాపు 9 ఏళ్ల పాటు పనిచేశారు.

# మోదీ ఉక్రెయిన్ పర్యటన.. అమెరికా స్పందనిదే..



వాషింగ్టన్: భారత ప్రధాని నరేంద్ర మోదీ ఉక్రెయిన్ పర్యటనపై వైట్‌హౌస్ స్పందించింది. ఈ పర్యటనతో శాంతి కోసం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెస్కీ చేస్తున్న ప్రయత్నాలకు అనుగుణంగా ఫలితం రావాలని ఆకాంక్షించింది.ఇది ఎంతో ముఖ్యమైనదని ప్రపంచ దేశాలు మోదీ పర్యటనపై ఆసక్తి కనబరుస్తున్నాయని పేర్కొంది. ఈ పర్యటన ద్వారా రష్యా, ఉక్రెయిన్ సంఘర్షణకు ముగింపు పలికినట్లయితే.. అది బాగా ఉపయోకరంగా ఉంటుందని భావిస్తున్నామని అమెరికా సెక్యూరిటీ కౌన్సిల్ అధికార ప్రతినిధి జాన్ కిర్బీ వెల్లడించారు.శుక్రవారం ఉదయం ఉక్రెయిన్ రాజధాని కీవ్ చేరుకున్న మోదీ ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీతో భేటీ అయ్యారు. ఉక్రెయిన్‌లో శాంతి పునఃస్థాపన కోసం జరిగే ప్రతీ ప్రయత్నంలో క్రియాశీలక పాత్ర పోషించేందుకు భారత్ సిద్ధంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. ఇంకెంతమాత్రమూ సమయం వృథా చేయకుండా కూర్చొని మాట్లాడుకోవాలని.. యుద్ధానికి ముగింపు పలకాలని రష్యా, ఉక్రెయిన్‌లకు పిలుపునిచ్చారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం విషయంలో భారత్ తటస్థంగా కాకుండా, శాంతివైపు ఉందని మోదీ చెప్పారు. వాణిజ్యం, రక్షణ, ఆరోగ్యసేవలు, ఔషధాలు, వ్యవసాయం, విద్య వంటి రంగాల గురించి అడిగి తెలుసుకున్నారు.మోదీ-జెలెన్‌స్కీల మధ్య జరిగిన చర్చల గురించి విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్ మీడియాతో మాట్లాడారు. ప్రాంతీయంగా శాంతి, సుస్థిరతల స్థాపన జరిగేలా వినూత్న పరిష్కార మార్గాన్ని కనుగొనేందుకు రష్యా, ఉక్రెయిన్ పరస్పరం చర్చలు జరుపుకోవాల్సిన ఆవశ్యకతను జెలెన్‌స్కీకి మోదీ నొక్కిచెప్పారని తెలిపారు. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో భారత్ శాశ్వత సభ్యత్వానికి ఉక్రెయిన్ మద్దతు పలికినట్లు పేర్కొన్నారు.కాగా గత నెలలో మాస్కో వెళ్లిన మోదీ రష్యా ఉక్రెయిన్ యుద్ధం గురించి అధ్యక్షుడు పుతిన్‌తో చర్చలు జరిపారు.

# మహిళలను గౌరవించే వ్యక్తిగా క్షమాపణ కోరా: కేటీఆర్




హైదరాబాద్ : మహిళలపై తాను చేసిన వ్యాఖ్యలకు వివరణ ఇవ్వడానికి కేటీఆర్.. తెలంగాణ మహిళా కమిషన్ ముందు ఈరోజు హాజరయ్యారు. తాను మహిళలను కించపరచాలనో, అవమానించాలనో ఆ వ్యాఖ్యలు చేయలేదని వివరణ ఇచ్చారు.తనవి ఏదో యథాలాపంగా చేసిన వ్యాఖ్యలే తప్ప ఉద్దేశపూర్వకంగా చేసినవని కావంటూ చెప్పుకొచ్చారు. మహిళలను తాను ఎంతో గౌరవిస్తానని, అలాంటి తాను యథాలాపంగా చేసిన వ్యాఖ్యలను కొందరు కావాలనే వక్రీకరించి ఇంత పెద్ద ఇష్యూ చేశారని ఆయన చెప్పుకొచ్చారు. అంతేకాకుండా రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులు, అఘాయిత్యాలపై చర్యలు తీసుకోవాలని మహిళా కమిషన్‌ను కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బాధ్యతగల పౌరుడిగా మహిళా కమిషన్ ముందు హాజరయ్యానని చెప్పారు. మహిళలను గౌరవించే వ్యక్తిగా ఆనాడు తాను మాట దొర్లటంపై క్షమాపణ కోరానని తెలిపారు.

**కాంగ్రెస్ దాడిని ఖండిస్తున్నా..**

"చట్టాన్ని గౌరవిస్తూ నేను కమిషన్ ముందు హాజరయ్యాను. ఆ సమయంలో కాంగ్రెస్ నేతలు మా నాయకులపై దాడి చేశారు. దానిని నేను తీవ్రంగా ఖండిస్తున్నా. మహిళలను గౌరవించాలన్న ఉద్దేశంతో మేము వస్తే మాపై దాడి చేయడం సరికాదు" అని మండిపడ్డారు. "ప్రభుత్వం మారిన 8 నెలల్లో మహిళలపై జరిగిన సంఘటనలను కమిషన్‌కు వివరించే ప్రయత్నం చేశా. వాటికి సంబంధించి పూర్తి వివరాలు తీసుకొచ్చాను. మళ్ళీ కమిషన్ ముందు హాజరుకావాల్సి ఉంటుందని చెప్పారు. తప్పకుండా వస్తానని చెప్పాను. ఏది ఏమైనా మా నాయకురాళ్లపై దాడి చేయడం సమంజసం కాదు. మా నాయకురాళ్లపై జరిగిన దాడిపై కూడా మహిళా కమిషన్ చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు.

**అసలేమైందంటే..**


ఆగస్టు 15న తెలంగాణ భవన్‌లో స్టేషన్ ఘన్‌పూర్‌కు చెందిన బీఆర్ఎస్ నేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకంపై కీలక వ్యాఖ్యలు చేశారు. "బస్సుల్లో అల్లం, వెల్లిపాయాలు గిల్లుకుంటే తప్పేముందని మంత్రి సీతక్క అంటున్నారు. అందుకే బస్సులు పెట్టరేమో మాకు తెలియదక్కా. బస్సుల్లో మహిళలు కొట్టుకుంటుంటే సీతక్కకి కనబడడం లేదా. ఒక్కో మనిషికి ఒక్కో బస్సు పెట్టండి. బస్సులు పెంచిన తర్వాత అవసరమైతే బ్రేక్ డాన్స్, రికార్డ్ డాన్స్ లు వేసుకోమనండి... మాకేంటి? అదనంగా బస్సులు పెంచాలని మేము డిమాండ్ చేస్తున్నాం" అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారి తీశాయి. ఆయన వ్యాఖ్యలను సుమోటోగా తీసుకుని మహిళా కమిషన్ ఆయనకు నోటీసులు జారీ చేసింది. దాంతో ఈరోజు ఆయన కమిషన్ ముందు హాజరైన తన వ్యాఖ్యలను వివరణ ఇచ్చుకున్నారు.

# తుంగభద్రలో పెరుగుతున్న నీటి మట్టం



బొమ్మనహాళ్: ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు తుంగభద్ర జలాశయానికి వరద కొనసాగుతోంది. డ్యాం 19వ గేటు కొట్టుకుపోవడంతో 35 టీంఎసీల నీటిని నదిలోకి విడుదల చేసిన సంగతి తెలిసిందే.ప్రస్తుతం ఎగువ నుంచి వరద వస్తుండడంతో డ్యాంలో క్రమక్రమంగా నీటి మట్టం పెరుగుతోంది. గేటు మరమ్మతుల తర్వాత 70 టీఎంసీలు ఉన్న నీటి మట్టం శుక్రవారం నాటికి 83.249 టీఎంసీలకు చేరుకుంది. ప్రస్తుతం తుంగభద్రకు 37,489 క్యూసెక్కుల వరద వస్తుండగా వివిధ కాలువలకు 9,488 క్యూసెక్కుల మేర నీరు విడుదల చేస్తున్నారు. డ్యాం నిండాలంటే మరో 20 టీఎంసీల నీరు రావాలి. మరో 10 రోజులు వరద ఇలాగే కొనసాగితే డ్యాం నిండుతుందని తుంగభద్ర బోర్డు అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అయితే 19వ గేటు స్థానంలో స్టాప్‌లాక్ అమర్చిన దృష్ట్యా నీటి నిల్వ 90 టీఎంసీలకు పరిమితం చేసే అవకాశం ఉంది.

# రైతుకు కలిసొచ్చిన అదృష్టం.. పొలంలో వజ్రం లభ్యం.. అదెంత ధర పలికిందో తెలిస్తే..



కర్నూలు: వాన కురిస్తే ఎక్కడైనా రైతు కళ్లల్లో చెప్పలేనంత ఆనందం.. కానీ కర్నూలు జిల్లాలో మాత్రం రైతులే కాదు.. అందరి కళ్లలోనూ ఆనందమే. వాన వెలిసిన వెంటనే వజ్రాల వేట మొదలవుతుంది.చిన్నా పెద్దా తేడా లేకుండా వజ్రాల వేటలో పడతారు. కొందరికి మాత్రం అదృష్టం ఎదురొచ్చి మరీ స్వాగతం పలుకుతుంది. వజ్రాల వేటకు వెళ్లకుండానే ఓ రైతుకు వజ్రం దొరికింది. సాదాసీదా వజ్రం కాదు.. మంచి మూల్యాన్ని తెచ్చిపెట్టిన వజ్రం దొరికింది. కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరిలో విలువైన వజ్రం లభ్యమైంది. పొలం పనులు చేస్తున్న వ్యవసాయ కూలికి వజ్రం దొరికింది. అదే పనిగా వజ్రాల వేటలో ఉన్నవారికి కూడా దొరకని విలువైన వజ్రం దొరికింది. దానిని ఓ వజ్రాల వ్యాపారి 12 లక్షల రూపాయల నగదు.. 5 తులాల బంగారం ఇచ్చి మరీ కొనుగోలు చేశాడు.వాస్తవానికి సామాన్యులకు వజ్రాల విలువ తెలియదు. భారీగా ఖరీదు చేస్తుందని తెలుసు కానీ ఎంత ఖరీదు చేస్తుందనేది మాత్రం తెలియదు. దీంతో కొందరు వ్యాపారులు వారిని నిలువునా ముంచేస్తున్నారు. ఏజెంట్లను నియమించుకుని పెద్ద దందానే నడిపిస్తున్నారని తెలుస్తోంది. వారి ద్వారా ప్రతి ఏటా కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారని సమాచారం. కూలీలకు దొరికిన వజ్రాలను తక్కువ ధరకు కొనుగోలు చేసి వారు తరువాత ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారని తెలుస్తోంది. జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా కర్నూలు, అనంతపురం జిల్లాల సరిహద్దుల్లో వజ్రాల నిక్షేపాలు ఉన్నాయనే విషయాన్ని ఎప్పుడో గుర్తించింది. అంతేకాకుండా ఇక్కడి భూమి పొరల్లో కింబర్‌లైట్ పైప్‌లైన్ ఉందని గనులు భూగర్భ శాఖ నిర్ధారించింది. ఈ రెండు జిల్లాలలోని పలు మండలాల్లో జీఎస్ఐ చెప్పినట్టుగా తరచూ ఏదో ఒక ప్రాంతంలో వజ్రాలు లభ్యమవుతూనే ఉన్నాయి.వాస్తవానికి వర్షం కురిసినప్పుడు అంటే వాతావరణంలో మార్పులు సంభవించినప్పుడు భూమిలో నుంచి విలువైన రాళ్లన్నీ బయటకు వస్తాయి. మధ్యప్రదేశ్‌లోని పన్నాలో డైమండ్ మైనింగ్ ఉంది. దానిలో భూమిలోని రాళ్లను తవ్వి తీసి మరీ వజ్రాల సెర్చింగ్ ప్రక్రియను చేపట్టడం జరుగుతుంది. అయితే కర్నూలు, అనంతపురం జిల్లాల్లోని పలు ప్రాంతాల్లోని భూగర్భం కూడా వజ్రాలు ఉన్నాయి. అవి భూగర్భంలో 150 మీటర్ల లోతున ఉంటాయి. వాతావరణంలో మార్పులు సంభవించినప్పుడు అవి బయటకు వస్తాయి. ఆ తరువాత వికోశీకరణ కారణంగా ఎండకు ఎండటం వల్లనో లేదంటే వర్షానికి తడవటం వల్లనో పగిలిపోతాయి. ఆ పగిలిన ముక్కలన్నీ వర్షాలకు కొట్టుకుపోతాయి. అవి కాస్తా ఎవరికో ఒకరికి దొరుకుతూ ఉంటాయి.

# ఏటా రూ.30 లక్షల జీతం.. రైల్లోనే జర్నీలు ఎందుకు?



అమరావతి : సోషల్ మీడియాతో ఉన్న సౌలభ్యమే ఇది. మన చుట్టూ ఉన్న కోట్లాది మంది నిత్యం ఎన్నో కొత్త విషయాల్ని తెలుసుకుంటారు. ఎవరికి వారు తన పరిధిలోని వారికి తమ విషయాల్ని షేర్ చేసుకుంటారు.సోషల్ మీడియా పుణ్యమా అని.. ప్రపంచంతో నేరుగా మాట్లాడే వీలుంది. దీని పుణ్యమా అని దూరాలు తగ్గిపోయి.. అన్నీ.. అందరూ దగ్గరకు వచ్చేసిన పరిస్థితి. షేర్ చేసుకోవాలనుకోవాలే కానీ.. నిమిషాల వ్యవధిలో తాము చెప్పాలనుకున్న సమాచారాన్ని చెప్పేసే వెసులుబాటు ఉంది. తాజాగా అలాంటి పనే చేసిన ఒక వ్యక్తి పోస్టు ఇప్పుడు వైరల్ గా మారింది.తాజాగా తాను ట్రైన్ జర్నీలో రూ.30లక్షల జీతం అందుకునే టెకీని కలిశానని.. అంత డబ్బులు సంపాదిస్తూ.. ట్రైన్ ర్నీనే ఎందుకు ఎంచుకుంటున్నారు? అని తాను అడిగితే అతడిచ్చిన సమాధానం ఇదేనంటూ చెప్పిన సంగతులు ఆసక్తికరంగానే కాదు..నిజమే కదా? అన్న భావన కలిగేలా చేస్తాయి. ఇంతకూ ఈ రియల్ స్టోరీని చెప్పిన ఆ వ్యక్తి ఎవరంటే.. చిరాగ్ దేశ్ ముఖ్. ఈ యువకుడు కూడా టెకీనే. తనకు ఎదురైన అనుభవాల్ని.. ముచ్చట్లను తన సోషల్ మీడియా ఖాతాలో పేర్కొంటూ ఉంటాడు.తాజాగా చిరాగ్ తన అనుభవాన్ని ఆసక్తికరంగా వెల్లడించాడు. "ట్రైన్ జర్నీలో ఒక ప్రముఖ కంపెనీలో ఐటీ డెవలపర్ గా పని చేస్తున్న వ్యక్తిని కలిశా. అతడి వార్షిక ప్యాకేజీ రూ.30 లక్షలు. ఏడాదికి ఇన్ని లక్షలు సంపాదిస్తున్నావు. ఇంకా ట్రైన్ జర్నీలే చేస్తున్నావేంటి? అంటూ ప్రశ్నించా. దీనికి ఆ టెకీ బదులిచ్చాడు. తన చదువు పూర్తి అయ్యాక ఉద్యోగం లేకుండా ఇబ్బంది పడ్డాను. అప్పట్లో ఒకసారి ట్రైన్ జర్నీ చేస్తున్నప్పుడు ఒక అన్నయ్య పరిచయమయ్యాడు. అతని కారణంగానే నాకు జాబ్ వచ్చింది. ఆ సమయంలోనే అనుకున్నా.. ఎప్పుడూ ట్రైన్ జర్నీ చేయాలని" అని తనతో చెప్పినట్లుగా పేర్కొన్నారు.చిరాగ్ షేర్ చేసిన స్టోరీ వైరల్ గా మారింది. ఈ స్టోరీని చదివిన వారు రియాక్టు అవుతున్నారు. ఈ సందర్భంగా పలువురు ఆసక్తికర అంశాల్ని వెల్లడించారు. విమాన ప్రయాణంలో ఒకరితో ఒకరు మాట్లాడుకోరని.. కానీ ట్రైన్ జర్నీ అలా కాదని..

# This is an inside story, Sandeep Ghosh may be arrested!

Kolkata Rape and Murder Case: When the Central Bureau of Investigation (CBI) could not find out the truth of its interest even after 72 hours of long and tiring interrogation. Or it can also be said that the CBI has already found out the truth, but it wanted to hear it from the mouth of RG Kar Medical College Principal Dr. Sandeep Ghosh, but the Principal sahab did not open his mouth while being in his senses, so now it has resorted to a polygraph test. What it means is that now the CBI team, under the supervision of some other capable doctor, will give an injection to Dr. Sandeep Ghosh and then tie him with wires and make him say something, and the machine will decide how much percent truth and how much percent lie the doctor sahab is telling.

**Permission granted to take a polygraph test**

On Thursday, the CBI had applied for a polygraph test of these five in Kolkata's Sealdah court, which was accepted by the court. Along with this, the CBI feels that the four doctor friends who saw the trainee doctor alive for the last time that night and had dinner with her for the last time that night also know a lot that they should know, so the CBI is now preparing to conduct their polygraph test as well.

**Sandip Ghosh's troubles are going to increase**

It is clear that in the rape-murder case of a lady doctor at Kolkata's RG Kar Medical College and Hospital, former principal Sandip Ghosh's troubles may increase immensely. Insiders are also saying that Dr. Sandip Ghosh may also be arrested by the CBI. Actually, Sandip Ghosh has been in the news ever since the case of rape and murder of a lady doctor in the hospital came to light. However, two days after the body of the trainee doctor was found in the seminar hall of the hospital on August 9, Sandip Ghosh resigned from the post of principal. But since then, he has been continuously facing questions from the central investigation agency.

**Sandeep is facing questions from CBI**

In the initial investigation of CBI, it became clear that only one person was involved in the rape and murder of the trainee doctor of RG Kar Hospital on the intervening night of 8th and 9th August. Sanjay Roy. But in the investigation of CBI till now, it has also become clear that after this incident came to light, the principal of RG Kar College, Dr. Sandeep Ghosh, deliberately tried his best to hush up the matter. But now did he do this effort in full consciousness, did he do it on someone's instructions, or is it the result of his negligence that he spoiled the scene of crime? CBI has to understand all this.



The investigating agency also wants to know whether pressure was also put on the police to be lax in this case? If yes, then why? To get to the bottom of such questions, CBI formally took permission from Sealdah Court for the polygraph test of Sandeep Ghosh.

**Dinner friends are also on the radar**

However, CBI has already questioned all the four doctors in this connection apart from Dr. Sandeep Ghosh. But in this questioning, there are some important questions which did not get answers. Some answers were found but not the ones that were expected. Rather, such answers were found which tell a different story. That is when CBI started feeling that the truth is something else but what is being shown and told is something else. That means these people are somehow hesitating to tell things related to the case openly. Hence, the entire ground for conducting a polygraph test was prepared. Because this is a scientific method which is accepted by the court also and no one is harmed in this.

**Searching for food in every way**

While battling the questions of CBI for seven consecutive days, Sandeep Ghosh has given many answers. His car has also been searched and investigation is going on. All the records of the hospital are being scrutinized. But CBI did not get anything to its liking. CBI is trying to understand whether Dr. Ghosh misused his car to destroy evidence. Whether he had any role in bringing or hiding any goods. Obviously, there is an attempt to hide something in this case, that is why CBI is resorting to this technique.

**Wherever you study, wherever you are, you are stuck there**

What a strange coincidence that Sandeep Ghosh, who became the principal of the same medical college from where he studied, is now facing questions for the crime committed in the same medical college. And if we look at it, he has emerged as the biggest culprit in the eyes of the world. There are many complaints against Sandeep Ghosh. The court has to decide how much is right or wrong, but in the current circumstances, he is not having good days. Whether these days will change or he has to see even worse days, it is only a matter of time.

## Setback For Vijayasai's Daughter In High Court



YCP Rajya Sabha MP Vijayasai Reddy's daughter Neha Reddy faced a setback in the Andhra Pradesh High Court in connection with the case filed against her illegal construction near Bheemili beach in Visakhapatnam.The High Court has instructed the Greater Visakhapatnam Municipal Corporation (GVMC) to take action against the illegal construction of a compound wall at Bheemili Beach by Neha Reddy.The construction of this compound wall violates Coastal Regulation Zone (CRZ) regulations. The court also asked the GVMC officials to submit a detailed report regarding the action taken against the construction.Jana Sena corporator Murthy Yadav filed a Public Interest Litigation in the High Court, alleging that no action had been taken by officials despite the construction of illegal establishments near Bheemili beach.A bench consisting of Justice Dheeraj Singh Thakur and Justice Cheemalapati Ravi heard the case yesterday on Friday. Advocate Ponnada Srivyas argued on behalf of the petitioner and stated that GVMC officials gave permission to the illegal constructions near Bheemili Beach.He further mentioned that Neha Reddy challenged the petition by filing an appeal to a single judge. However, the judge did not issue any interim stay orders.After hearing the arguments, the bench stated that action should be taken against the construction if no interim stay was granted by the court. The next hearing has been postponed to September 11.

## 'Close ties with government, picking up college girls'; Shocking allegations against leading actor


THIRUVANANTHAPURAM: Financial expert and teacher Mary George has made serious allegations against a prominent Malayalam actor, accusing him of luring young women from Thiruvananthapuram Women's College in the 1980s with promises of film roles.In a recent media interview, Mary George revealed that the actor, who had significant connections with the government, would regularly pick up young women in his expensive car from outside the college gates.Mary George stated that this issue was brought to her attention by fellow teachers, who recently disclosed their concerns to her. She added that had she been aware of this at the time, she would have intervened. According to her, the actor would arrive daily in an expensive car and wait outside the college gate, where some girls would then get into the vehicle. Teachers became aware of this behaviour through the students and began closely monitoring the situation. Once the teachers confirmed the truth of the incidents, they reported it to the principal. The principal observed the actor's actions and identified which girls were involved, but despite this, she felt powerless to intervene.After attempting to address



the situation but realizing it was futile, the principal advised her colleagues not to interfere further. Mary George also noted that the actor in question remains active in the film industry to this day.

## Amazon Employee Admits Earning Rs 3 Crore For Doing 'Almost Nothing'

In today's job market, success often hinges on achieving work goals and securing a strong compensation package. However, this wasn't the case for a senior Amazon employee who, despite earning around Rs 3 crore, found himself doing almost nothing.He shared his story on Blind, an anonymous professional community, where people discuss workplace experiences. After being laid off from Google, he landed a role at Amazon as a Senior Technical Program Manager, with a total compensation of $370,000 (approximately Rs 3 crore). Interestingly, he admitted to joining Amazon with the intention of doing "nothing" and earning easy money-and that's exactly what happened."I joined Amazon 1.5 years ago after I was included in Google's layoff. I joined with the intention of doing "nothing," getting free money, and eventually getting pip'd. I put in about 8 hours a week, mostly in meetings. Without exaggeration, I owned 0 kingpin goals (Amazon goal process), resolved 7 tickets, and deliv-




ered 1 automated dashboard that I built using ChatGPT in 3 days (but said it took 3 months)," he revealed.The employee went on to boast that his typical 8-hour workday mostly consists of turning down requests from other teams looking to integrate with his department or making them do over 95 per cent of the work themselves. His post quickly went viral, sparking a wide range of reactions. While many criticised his approach, others found it appealing. One user commented, "People who tie their self-esteem and purpose to their corporate job are completely wrong. A person working 2 hours a day, getting paid for 8, and having all that time for their private lives, family, and hobbies is winning at life."Another commented, "There is more to life than scamming people and abusing their trust.""People that are butthurt about this: 99% of you corporate peons are useless and in denial. If you work a lot, you are either just inefficient or keeping yourself busy with random BS. If you genuinely believe you should work 8-10h per day you drank the corporate kool-aid," another comment read.One of the comments read, "These people are ruining the game for everyone else that actually wants to work and earn an honest day's work."A user asserted why tech companies brought layoffs and wrote, "People like this are the reasons why the tech bro layoffs happened. Not even kidding they're paid way too much to do nothing."Reshared on the X platform, the tweet has garnered over 3 million views.








# గేమ్ ఛేంజర్.. అసలు ఆటకు టైముంది!

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కొత్త సినిమా కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. "ఆర్ఆర్ఆర్" తర్వాత రామ్ చరణ్ నుంచి సోలో మూవీ రాక రెండేళ్లు అయిపోతోంది. "ఆర్ఆర్ఆర్" తో వచ్చిన పాన్ ఇండియా బ్రాండ్ ని ఎస్టాబ్లిష్ చేసుకోవడానికి రామ్ చరణ్ కూడా వెయిట్ చేస్తున్నాడు. శంకర్ దర్శకత్వంలో చేసిన "గేమ్ చేంజర్" తన ఇమేజ్ ని మరింత పెంచుతుందని చరణ్ ఎక్స్ పెక్ట్ చేస్తున్నాడు. దిల్ రాజు నిర్మిస్తోన్న ఈ మూవీ షూటింగ్ ఆల్ మోస్ట్ కంప్లీట్ అయిపోయింది. శంకర్ ప్రస్తుతం "గేమ్ చేంజర్" పోస్ట్ ప్రొడక్షన్ పైన దృష్టిపెట్టారు. డిసెంబర్ లో క్రిస్మస్ కానుకగా గేమ్ చేంజర్ మూవీ ప్రేక్షకుల ముందుకి రాబోతోంది. అయితే ఈ సినిమాపైన హైప్ క్రియేట్ చేసే రేంజ్ అప్డేట్ ఇప్పటి వరకు శంకర్ నుంచి రాలేదు. మెగా ఫ్యాన్స్ సాలిడ్ అప్డేట్ ని కోరుకుంటున్నారు. "దేవర" సినిమా నుంచి వచ్చిన రెండు సాంగ్స్ ఆ చిత్రంపైన ఎక్స్ పెక్టేషన్స్ అమాంతం పెంచేశాయి. అదే స్థాయిలో భారీ అంచనాలు క్రియేట్ చేసే సాంగ్స్ లేదంటే టీజర్ "గేమ్ చేంజర్" నుంచి రిలీజ్ చేస్తే బాగుంటుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఇప్పటికే "గేమ్ చేంజర్" నుంచి జరగండి జరగండి అంటూ సాగే పాటని ఫస్ట్ సింగిల్ గా రిలీజ్ చేసిన పెద్ద కిక్ ఇవ్వలేదు. సాంగ్ ట్యూన్ కూడా కాపీ అంటూ విమర్శలు వచ్చాయి. థమన్ నుంచి అంతకుమించిన బీట్స్ ని ప్రేక్షకులు ఎక్స్ పెక్ట్ చేస్తున్నారు.

# తేజ సజ్జా.. ఆ హీరోలు చేసిన తప్పులు చేయకుండా..



హనుమాన్ సినిమాతో పాన్ ఇండియా యాక్టర్ గా మారిపోయిన యంగ్ హీరో తేజ సజ్జాకి ప్రస్తుతం టాలీవుడ్ లో ఫుల్ డిమాండ్ ఉంది. చాలా మంది నిర్మాతలు తేజా సజ్జాతో మూవీస్ చేయడం కోసం ఎదురుచూస్తున్నారు. అడ్వాన్స్ లు కూడా ఆఫర్ చేస్తున్నారు. ముఖ్యంగా పెద్ద ప్రొడక్షన్ హౌస్ ల నుంచి తేజా సజ్జాకి అడ్వాన్స్ లు వస్తున్నాయంట. అయితే ఆయన మాత్రం అడ్వాన్స్ లు తీసుకోవడం లేదనే టాక్ ఇప్పుడు వినిపిస్తోంది. నిజానికి ఒక హీరోకి సక్సెస్ వచ్చాక పెద్ద ప్రొడక్షన్ హౌస్ లు అన్ని కూడా అతని చుట్టూ చేరుతాయి. నెక్ట్ ప్రాజెక్ట్ కోసం అడ్వాన్స్ లు ఇస్తాయి. చాలా మంది యంగ్ హీరోలు అడ్వాన్స్ లు తీసుకొని సదరు నిర్మాణ సంస్థతో మూవీ చేయడానికి అంగీకరిస్తాడు. ప్రాజెక్ట్ లేట్ అయిన కూడా ఏదో ఒక సమయంలో మాత్రం వారితో సినిమా ఉంటుందనే నమ్మకం హీరోకి ఉంటుంది. పెద్ద ప్రొడక్షన్ హౌస్ లతో వర్క్ చేస్తే వేగంగా లైమ్ లైట్ లోకి రావొచ్చని యంగ్ హీరోలు అనుకుంటారు. అందుకే అడ్వాన్స్ లు తీసుకోవడానికి రెడీ అయిపోతారు. అయితే తేజా సజ్జా మాత్రం ఈ విషయంలో కాస్తా బ్యాక్ స్టెప్స్ వేస్తున్నారనే మాట వినిపిస్తోంది. పాన్ ఇండియా ఇమేజ్ తర్వాత వేరే నిర్మాతల నుంచి పెద్ద మొత్తంలో అడ్వాన్స్ లు తేజా సజ్జాకి వస్తున్నాయంట. అయితే అతను మాత్రం అడ్వాన్స్ ని సున్నితంగా తిరస్కరిస్తున్నారంట. మంచి కథ సెట్ అయితే ఫ్యూచర్ లో కచ్చితంగా ప్రాజెక్ట్ చేస్తానని చెబుతున్నారంట. ఒకసారి అడ్వాన్స్ తీసుకుంటే నిర్మాతలు సజెస్ట్ చేసిన కథని కొన్నిసార్లు తప్పనిసరి పరిస్థితిలో యాక్సప్ట్ చేయాల్సి రావొచ్చు. అలాంటి ఇబ్బంది ఉండకూడదని ముందుగానే కథ విన్న తర్వాత తన ఆ స్టోరీ సెట్ అవుతుందని అనిపించి నచ్చితేనే తేజా సజ్జా ఒకే చేస్తున్నాడంట. పాన్ ఇండియా ఇమేజ్ ని నిలబెట్టుకోవడానికి ఎక్కువగా యూనివర్సల్ అప్పీల్ ఉన్న కథలనే తేజా సజ్జా ఒప్పుకోవాలని అనుకుంటున్నారంట. గతంలో అడ్వాన్స్ లు తీసుకొని కొంతమంది హీరోలు కెరీర్ ను డ్యామేజ్ చేసుకున్నారు. నచ్చకపోయినా అడ్వాన్స్ తీసుకున్నామనే కారణంగానే కళ్ళు మూసుకొని కొన్ని సినిమా షూటింగ్స్ లలో పాల్గొన్నారు. ఒకప్పుడు వరుణ్ తేజ్, రాజ్ తరుణ్ లాంటి హీరోలు ఇదే తరహాలో మిస్టేక్స్ చేసి డిజాస్టర్స్ ఎదుర్కొన్నారు. ఇక ఇప్పుడు తేజ మాత్రం అలాంటి పొరపాటు చేయకూడదని ఫిక్స్ అయ్యాడు. ప్రస్తుతం పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీలో తేజా సజ్జా మిరాయ్ అనే మరో సూపర్ హీరో మూవీ చేస్తున్నాడు. కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఈ మూవీ రిలీజ్ తర్వాత నెక్ట్ ప్రాజెక్ట్ పై ఎనౌన్స్ మెంట్ ఇవ్వాలని తేజా సజ్జా భావిస్తున్నాడంట. ఆ లోపు కథలు వింటూ అందులో తనకి పెర్ఫెక్ట్ గా సరిపోయే వాటిని లైన్ లో పెట్టుకుంటున్నాడని టాక్ వినిపిస్తోంది.

# నితిన్ హోమ్ బ్యానర్‌లో మరో క్రేజ్ ప్రాజెక్ట్




హీరో నితిన్ హోమ్ బ్యానర్ శ్రేష్ఠ్ మూవీస్ అప్పుడప్పుడు కొన్ని నిర్ణయాలతో హాట్ టాపిక్ గా మారుతూ ఉంటుంది. నితిన్ తండ్రి సుధాకర్ రెడ్డి, అక్క నిఖిత రెడ్డి సినిమాలని నిర్మించడంతో పాటు ఇతర మూవీస్ ని డిస్టిబ్యూట్ చేస్తూ ఉంటారు. శ్రేష్ఠ్ మూవీస్ కి తెలుగు రాష్ట్రాలలో డిస్టిబ్యూషన్ కంపెనీగా మంచి పేరుంది. గతంలో యూనివర్సల్ యాక్టర్ కమల్ హాసన్ విక్రమ్ సినిమా తెలుగు రాష్ట్రాల థీయాట్రికల్ రైట్స్ ని శ్రేష్ఠ్ మూవీస్ సొంతం చేసుకుంది. ఈ సినిమా వారికి మంచి లాభాలు తెచ్చిపెట్టింది. ఇప్పుడు మరో తమిళ్ మూవీ తెలుగు రాష్ట్రాల థీయాట్రికల్ రైట్స్ ని శ్రేష్ఠ్ మూవీస్ సొంతం చేసుకుంది. శివ కార్తికేయన్ హీరోగా రాజ్ కుమార్ పెరిస్వామి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న పాన్ ఇండియా మూవీ అమరన్. ఈ మూవీలో సాయి పల్లవి హీరోయిన్ గా నటిస్తోంది. ఈ సినిమా అక్టోబర్ 31న దీపావళి సందర్భంగా రిలీజ్ కాబోతోంది. ఈ మూవీని రాజ్ కమల్ ఫిల్మ్ ఇంటెర్నేషనల్, సోనీ పిక్చర్స్ సంయుక్తంగా భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నాయి. రాజ్ కమల్ బ్యానర్ కమల్ హాసన్ దనే సంగతి అందరికి తెలిసిందే. విక్రమ్ సినిమాతో శ్రేష్ఠ్ మూవీస్ అధినేత సుధాకర్ రెడ్డికి మంచి అనుబంధం ఏర్పడింది. ఈ నేపథ్యంలో అమరన్ సినిమా తెలుగు స్టేట్స్ థీయాట్రికల్ రైట్స్ ని ఫ్యాన్సీ ధరకి సొంతం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ మూవీ రైట్స్ ని శ్రేష్ఠ్ మూవీస్ దక్కించుకుందని తాజాగా వీడియో రిలీజ్ చేసి కన్ఫర్మ్ చేశారు. ఇప్పటికే ప్రేక్షకుల ముందుకొచ్చిన అమరన్ టీజర్ కి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. శివ కార్తికేయన్ కెరియర్ లోనే హైయెస్ట్ బడ్జెట్ తో ఈ మూవీ తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో ఇండియన్ ఆర్మీ ఆఫీసర్ గా శివ కార్తికేయన్ కనిపించబోతున్నాడు. తెలుగు రాష్ట్రాలలో కూడా శివ కార్తికేయన్ కి మంచి మార్కెట్ ఉంది. అలాగే సాయి పల్లవి ఇమేజ్ కూడా అమరన్ సినిమాకి ప్లస్ అవుతుందని అంచనా వేస్తున్నారు. శివ్ అరోరా, రాహుల్ సింగ్ రాసిన ఇండియన్ మోస్ట్ ఫియర్ లెస్ బుక్ లో మేజర్ వరదరాజన్ చాప్టర్ ఆధారంగా అమరన్ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం ఈ మూవీ పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది. జీవీ ప్రకాష్ కుమార్ మ్యూజిక్ కూడా ఈ చిత్రానికి అదనపు ఆకర్షణ అవుతుందని భావిస్తున్నారు. శివ కార్తికేయన్ కెరియర్ లో పవర్ ఫుల్ యాక్షన్ ప్యాక్డ్ కథాంశంతో చేస్తోన్న సినిమా ఇదే కావడంతో భారీ అంచనాలు క్రియేట్ అయ్యి ఉన్నాయి.

# చిరు మూవీ... బేబమ్మ క్లారిటీ ఇచ్చింది!



మెగా హీరో వైష్ణవ్ తేజ్ తో ఉప్పెన సినిమాలో నటించి తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ కృతి శెట్టి. ఆ సినిమాలో కృతి పోషించిన బేబమ్మ పాత్రకు మంచి స్పందన వచ్చింది. అందంతో పాటు అభినయం తో మెప్పించింది అంటూ విమర్శకులు ప్రశంసలు కురిపించారు. ఆ సినిమా తర్వాత టాలీవుడ్ లో కృతి శెట్టి వరుసగా సినిమాలు చేసింది. అందులో ఎక్కువ శాతం సినిమాలు నిరాశపరచడంతో టాలీవుడ్ లో ఆఫర్లు తగ్గాయి. దాంతో తమిళ, మలయాళ సినిమాల్లో ఈ అమ్మడు నటిస్తోంది. తాజాగా మలయాళ మూవీ 'అజయంతే రందం మోషణం' లో టొవినో థామస్ తో కలిసి నటించింది. వచ్చే నెల 12న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఆ సినిమా ప్రమోషన్ లో భాగంగా కృతి శెట్టి ఇటీవల ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. తెలుగు సినిమా ఇండస్ట్రీకి మరియు మలయాళ సినిమా ఇండస్ట్రీకి మధ్య ఉన్న తేడాను చెప్పుకొచ్చింది. అలాగే చిరంజీవి సినిమాలో వచ్చిన ఆఫర్ ను తిరస్కరించినట్లుగా వస్తున్న వార్తలపై కూడా ఆ ఇంటర్వ్యూలో కృతి శెట్టి స్పందించింది. కృతి శెట్టి మాట్లాడుతూ... అజయంతే రందం మోషణం సినిమాలో మూడు ఇంటర్ కనెక్టెడ్ టైమ్ ల కథను చూపించడం జరిగింది. సినిమా కోసం పని చేసిన ప్రతి ఒక్కరు చాలా కష్టపడ్డారు. విజువల్స్ చాలా అద్భుతంగా ఉంటాయి. ఇండస్ట్రీకి వచ్చిన తక్కువ సమయంలోనే ఇలాంటి ఒక గొప్ప మూవీలో, పెద్ద సినిమాలో నటించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. ఒక పల్లెటూరి అమ్మాయిగా నేను ఈ సినిమా ద్వారా కనిపించబోతున్నాను. మలయాళం నేర్చుకోవడం కోసం చాలా కష్టపడ్డాను. టొవినో థామస్ నాకు భాష నేర్చుకోవడంలో చాలా సహాయం చేశాడు. టాలీవుడ్, కోలీవుడ్ లో పోల్చితే మలయాళ సినిమాలకు కాస్త ఎక్కువ సమయం వర్క్ చేయాల్సి ఉంటుంది. ఈ సినిమా షూటింగ్ ప్రారంభం అయిన కొత్తలో చాలా ఇబ్బంది పడ్డాను. కొన్ని సార్లు నిద్ర లేకుండా షూటింగ్ చేసిన సందర్భాలు ఉన్నాయి. ఎంత నిద్ర లేకుండా షూటింగ్ చేసినా కూడా యూనిట్ సభ్యులు అంతా కూడా చాలా యాక్టివ్ గా ఉండేవారు. వారితో అలవాటు పడేందుకు నేను చాలా రోజులు కష్టపడాల్సి వచ్చిందని కృతి శెట్టి చెప్పుకొచ్చింది. ఆ మధ్య చిరంజీవి నటిస్తున్న ఒక సినిమాలో కృతి శెట్టికి అవకాశం వచ్చిందని, కానీ ఆమె ఆ ఆఫర్ ను తిరస్కరించిందనే వార్తలు వచ్చాయి. వాటి పై తాజా ఇంటర్వ్యూలో కృతి శెట్టి స్పందించింది. చిరంజీవి గారితో సినిమా ఆఫర్ వచ్చిందని, నేను తిరస్కరించాను అంటూ వచ్చిన వార్తలు పూర్తిగా అవాస్తవం. అసలు చిరు గారి సినిమా కోసం నన్ను ఏ ఒక్కరు సంప్రదించలేదు. అలాంటి ఆఫర్ వస్తే తప్పకుండా చేసేందుకు సిద్దంగా ఉంటాను. మంచి సినిమాలు చేయాలని ఎప్పుడూ కోరుకుంటూ ఉంటానని పేర్కొంది.

# స్పిరిట్.. సందీప్ ప్లాన్ ఎలా ఉండబోతోంది?



యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ వరుస ప్రాజెక్ట్స్ తో బిజీగా ఉన్నప్పటికీ, ఎలాంటి టెన్షన్ లేకుండా ప్లానింగ్ చేయడం అనేది ప్రస్తుతం చర్చనీయాంశం అవుతోంది. సలార్, కల్కి 2898ఏడీ వంటి భారీ చిత్రాలతో మంచి విజయాలు అందుకున్న ప్రభాస్, ఈ ఏడాదిలో ఒక్క సినిమాతో మాత్రమే అభిమానులను అలరించగలిగాడు. అయితే, రాబోయే కాలంలో మాత్రం ప్రభాస్ నుండి మరిన్ని చిత్రాలు ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉందని సమాచారం. ప్రస్తుతం ప్రభాస్ మారుతి దర్శకత్వంలో రాజాసాబ్ అనే సినిమా చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ ఇప్పటికే షూటింగ్ దశలో ఉండగా, వచ్చే ఏడాది ఏప్రిల్ లో ఈ సినిమాను విడుదల చేయనున్నట్లు టాక్ వినిపిస్తోంది. కల్కి 2898ఏడీ పార్ట్ 2 సినిమా కూడా కంప్లీట్ చేయాల్సి ఉంది. ఇక రీసెంట్ గా హను రాఘవపూడి దర్శకత్వంలో న్యూ ప్రాజెక్ట్ ను లాంచ్ చేశాడు. మరొకవైపు, సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో స్పిరిట్ అనే సినిమా ప్రభాస్ చేయనున్నాడు. ఆ సినిమాపై మాస్ ఆడియెన్స్ లో అంచనాలు గట్టిగానే ఉన్నాయి. ఇందులో ఆయన పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నారు. ఇక హను రాఘవపూడి దర్శకత్వంలో ఫౌజీ అనే మరో ప్రాజెక్ట్‌ను కూడా మొదలుపెట్టారు. ఈ సినిమా రెండవ ప్రపంచ యుద్ధం నేపథ్యంలో ఉంటుందని, ఇందులో ప్రభాస్ బ్రిటిష్ ఇండియా కాలంలో సైనికుడిగా కనిపించనున్నట్లు తెలుస్తోంది. ఇవి రెండు కూడా పవర్ ఫుల్ పాత్రలు కావడంతో, ప్రభాస్ ఫిజికల్ ఫిట్‌నెస్ కోసం ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుంది. పోలీస్ ఆఫీసర్ పాత్రలో ప్రభాస్ ను చూసేందుకు అభిమానులు ఎంతో ఆత్రుతగా ఉన్నారు. అలాగే, సోల్జర్ పాత్రలో ఆయన నటన కూడా మరింత ఆకర్షణీయంగా ఉండేలా ఉండాలని భావిస్తున్నారు. ప్రస్తుతం వినిపిస్తున్న టాక్ ప్రకారం సందీప్ రెడ్డి స్పిరిట్ ప్రాజెక్టు వచ్చే ఏడాది మొదట్లో సెట్స్ పైకి వెళ్లే అవకాశం ఉందట. ఇక సినిమాను ఏడాదిలో ఫినిష్ చేయాలని దర్శకుడు ఒక ప్లాన్ సెట్ చేసుకునే ప్రయత్నం చేసున్నాడట. అంటే సినిమాను 2026 లోనే వీలైనంత తొందరగా ఆడియెన్స్ ముందుకు తీసుకు రావచ్చని తెలుస్తోంది. దీంతో పాటు ప్రభాస్ హను షూటింగ్ ఒకేసారి చేయనున్నట్లు సమాచారం. ఎందుకంటే, ఈ రెండు చిత్రాలలో ఆయన లుక్ దాదాపుగా ఒకే విధంగా ఉండొచ్చని టాక్. ఒకేసారి షూటింగ్ పూర్తిచేయడం వల్ల ప్రభాస్ కు మరింత సులువుగా ఉండబోతోందట. ఇక కల్కి 2898ఏడీ పార్ట్ 2 వచ్చే ఏడాదిలో షూటింగ్ ప్రారంభం కానుందనేది మరో వార్త. ఇక సలార్ పార్ట్ 2 షూటింగ్ ఎప్పుడు స్టార్ట్ అవుతుందో క్లారిటీ రావాల్సి ఉంది. మొత్తానికి వరుస సినిమాలతో బిజీగా ఉన్నప్పటికీ, ప్రభాస్ తన ప్లానింగ్‌ను సక్రమంగా చేసుకుంటూ, అభిమానులకు మంచి కిక్ ఇస్తున్నాడు.

# క్రికెట్‌కు శిఖర్ ధావన్ గుడ్‌బై.. రిటైర్మెంట్ ప్రకటించిన గబ్బర్




టీమ్ ఇండియా సీనియర్ ఆటగాడు శిఖర్ ధావన్ సంచలన ప్రకటన చేశాడు. ఆటకు వీడ్కోలు పలుకుతున్నట్లు తెలిపాడు. అంతర్జాతీయ, దేశవాళీ క్రికెటర్ నుంచి ఇక రిటైర్మెంట్ తీసుకుంటున్నట్లు చెబుతూ శనివారం ఉదయం సామాజిక మాధ్యమాల్లో ఓ ఉద్వేగభరిత వీడియో పోస్ట్ చేశాడు. "ప్రస్తుతం నేను ఓ కీలక పాయింట్ వద్ద ఉన్నా. వెనక్కి తిరిగి చూసుకుంటే ఎన్నో జ్ఞాపకాలు.. ముందుకెళ్తే కొత్త జీవితం..! దేశం కోసం ఆడాలనేది నా కల. అదృష్టవశాత్తూ ఆ అవకాశం నాకు లభించింది. ఈ ప్రయాణంలో నాకు అండగా నిలిచిన నా కుటుంబం, చిన్ననాటి కోచ్‌లు, నా జట్టుకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెబుతున్నా. క్రికెట్‌తో నాకో కొత్త కుటుంబం, పేరు, ఎంతో ప్రేమాభిమానాలు లభించాయి. అయితే, జీవితంలో ముందుకెళ్లాలంటే పేజీలు తిప్పక మానదు. అందుకే అంతర్జాతీయ, దేశవాళీ క్రికెట్ రిటైర్మెంట్ ప్రకటిస్తున్నా. క్రికెట్ ప్రయాణానికి వీడ్కోలు పలుకుతుంటే నా మనసు ప్రశాంతంగా ఉంది. నా దేశం కోసం నేనెంతో ఆడా..! ఇకపై మళ్లీ ఆడే అవకాశం రాకపోవచ్చు అందుకు బాధపడాల్సిన అవసరం లేదని నా మనసుకు చెబుతున్నా" అని గబ్బర్ ఆ వీడియోలో పేర్కొన్నాడు.

**అలాంటి మ్యాచ్‌లు మారాయిలా**

టీమ్ ఇండియా ఓపెనర్‌గా ధనాధన్ మెరుపులు మెరిపించిన ధావన్.. తన కెరీర్‌లో ఇప్పటివరకు 167 వన్డేలు, 34 టెస్టులు, 68 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. వన్డేల్లో 6,793, టెస్టుల్లో 2,315 పరుగులు చేశాడు. టీ20ల్లో 1,759 పరుగులు చేశాడు. వన్డేల్లో 17, టెస్టుల్లో 7 శతకాలు శిఖర్ ధావన్ ఖాతాలో ఉన్నాయి. ఇంగ్లాండ్‌లో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలో 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్'గా నిలిచాడు. మొహాలీలో టెస్టుల్లో అరంగేట్రంలోనే ఆస్ట్రేలియాపై 185 పరుగులతో అదరగొట్టి.. టెస్టుల్లో తొలి మ్యాచ్‌లోనే అత్యంత వేగవంతమైన సెంచరీ బాదిన ఆటగాడిగా సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఐపీఎల్‌లోనూ ధావన్ రాణించాడు. హైదరాబాద్‌తో పాటు దిల్లీ, ముంబయి, పంజాబ్ జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. ఇందులో దిల్లీ, పంజాబ్ జట్లకు కెప్టెన్సీ చేశాడు. మొత్తంగా ఈ లీగ్ టోర్నీలో 222 మ్యాచ్‌లు ఆడి 6769 పరుగులు చేశాడు. ఇందులో రెండు శతకాలు, 51 అర్ధశతకాలు ఉన్నాయి. ఈ ఏడాది పంజాబ్‌కు ప్రాతినిధ్యం వహించినప్పటికీ.. ఫిట్‌నెస్ సమస్య కారణంగా కేవలం 5 మ్యాచ్‌లకు పరిమితమయ్యాడు. ఫామ్ లేమి, యువ ఆటగాళ్ల పోటీతో గత రెండేళ్లుగా టీమ్‌ఇండియాకు దూరమయ్యాడు. గబ్బర్ నిర్ణయంతో అభిమానులు షాకయ్యారు.

# థ్రిల్లింగ్ మ్యాచ్.. ఒకటి కాదు.. రెండు కాదు.. 3 సూపర్ ఓవర్లు



సాధారణంగా పొట్టి ఫార్మాట్‌లో ఇరు జట్లు సమాన స్కోరు సాధించినప్పుడు విజేతను తేల్చడానికి సూపర్ ఓవర్ నిర్వహిస్తుంటారు. కొన్నిసార్లు రెండు సూపర్ ఓవర్ల తో ఫలితం తేలిన సందర్భాలూ ఉన్నాయి. కానీ, టీ20 క్రికెట్ చరిత్రలోనే తొలిసారి ఏకంగా మూడు సూపర్ ఓవర్లను నిర్వహించాల్సి వచ్చింది. కర్ణాటక ప్రీమియర్ లీగ్ అయిన 'మహారాజా టీ20 ట్రోఫీ 'లో భాగంగా బెంగళూరు బ్లాస్టర్స్, హుబ్లీ టైగర్స్ మధ్య ఈ ఉత్కంఠభరిత మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన హుబ్లీ టైగర్స్ నిర్ణీత ఓవర్లలో 164 పరుగులు చేసింది. ఆ తర్వాత ఛేదనకు దిగిన మయాంక్ అగర్వాల్ నేతృత్వంలోని బెంగళూరు బ్లాస్టర్స్ చివరి బంతికి రనౌట్ అవడంతో స్కోరు సమమైంది. దీంతో మ్యాచ్ సూపర్ ఓవర్‌కు వెళ్లింది. ఇందులోనూ ఇరు జట్లు 10 పరుగులు చేయగా.. మళ్లీ టై అయ్యింది. దీంతో రెండో సూపర్ ఓవర్ నిర్వహించారు. ట్విస్ట్ ఏంటంటే.. రెండు సూపర్ ఓవర్లలోను బెంగళూరు, హుబ్లీ జట్లు సమానంగా 8 పరుగుల చొప్పున చేశాయి. దీంతో మూడోసారి టై బ్రేకర్ నిర్వహించక తప్పలేదు. మూడో సూపర్ ఓవర్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన బెంగళూరు 12 పరుగులు చేసింది. ఛేదనలో హుబ్లీ ఆటగాడు మన్వంత్‌కుమార్ చివరి బంతికి ఫోర్ కొట్టి 13 పరుగులతో జట్టును గెలిపించాడు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA - 522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com